

# భద్రాద్రి దేవస్థాన ఆలయ పునఃనిర్మాణం రామయ్య కృప

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త



సోమవారం 27, ఏప్రిల్ 2026 16 పేజీలు

**భద్రాద్రిలో గోదావరి పుష్కరాల నాటికి భవ్య రామ మందిరం పూర్తి**

**త్రిదండి చినజీయర్‌స్వామి వెల్లడి**

2వ పేజీలో...



**భద్రాచలం, ప్రభాతవార్త:**
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థాన పునఃనిర్మాణం రామయ్య కోరుకున్నదేనని, ఆయన కృపతోనే ముందుకు సాగుతుందని, 2027 సంవత్సరం జూలైలో జరిగే గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలంలో భవ్య రామ మందిరం రామ భక్తులకు




## హైకోర్టులో దొంతికుంట.. సంచలనం

**బఫర్‌జోన్‌తో సంబంధం లేదన్న ఇరిగేషన్**

**చెర్వు లోపలే వాకింగ్ ట్రాక్ నిర్మాణమని ధృవీకరణ**

**కోటగిరి వాదనతో ఏకీభవించిన ఇంజనీర్లు**

**ఆమేరకు తీర్పు చెప్పిన న్యాయమూర్తి**

2వ పేజీలో...

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**
దొంతికుంట చెర్వులో నిర్మింప తలపెట్టిన "వాకింగ్ ట్రాక్" ఈ సర్వే నెంబర్‌కి ఆనుకుని ఉన్న పట్టాభూమిలోకి వెళ్ళనీయమని నీటిపారుదల శాఖ హైకోర్టుకి ధృవీకరించింది. నెంబర్:1333లో గల ప్రైవేటు ల్యాండ్‌లోకి ట్రాక్ వస్తే తమకు పరిహారం చెల్లించాలంటూ యజమాని కోటగిరి రామమోహన్‌రావు తెలంగాణా హైకోర్టులో రిట్‌పిటిషన్ నెంబర్:10222/2026 ద్వారా పిటిషన్ దాఖలు చేసిన సంగతి విదితమే. ఈ నేపధ్యంలో పైన పేర్కొన్నట్లుగా ఇరిగేషన్ కౌంటర్ దాఖలు చేయడమే కాకుండా..అండర్‌టేకింగ్ ఇవ్వడం గమనార్హం. ఇప్పటికే రెవెన్యూ సహకారంతో జాయింట్ సర్వే పూర్తిచేసి చెర్వు లొకేట్ అయినటువంటి 1349 హద్దులు అధికారికంగా నిర్ణయింపబడ్డాయని.,అందువల్ల






## అనుమానస్పద స్థితిలో తండ్రి, కూతురు మృతి

**ఇంట్లోంచి దుర్వాసన రావడంతో విషయం వెలుగులోకి**

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త**
ఖమ్మం నగరంలోని 50వ డివిజన్ పరిధిలోని బురహాన్‌పురం సాయిబాబా గుడి సమీపంలో దారుణం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగులోకి రావడంతో తీవ్ర సంచలనం కలిగించింది.. నేలకొండపల్లి మండలంలోని అనంత నగర్ గ్రామానికి చెందిన కనతాల రాము తన కుటుంబంతో కలిసి బొడ్రాయి వద్ద సెంటర్లోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. ఆదివారం ఇంట్లో ఏదో వాసన వస్తుందని పక్కన ఉన్న వారు లోపలికి వెళ్లి చూడగా అనుమానాస్పద

2వ పేజీలో...









# భద్రాద్రి దేవస్థాన ఆలయ పునఃనిర్మాణం రామయ్య కృప

మొదటి పేజీ తరువాయి..

అందుబాటులోకి వస్తుందని త్రిదండి చినజీయర్‌స్వామి వెల్లడించారు. ఆదివారం భద్రాచలంలోని రామాలయంలో జరిగిన కళావాహన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. సత్యానికి, ధర్మానికి ప్రతిరూపుడైన భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారు తన ఆలయాన్ని నూతనంగా నిర్మించుకుంటున్నారని,

ఈ రోజున జీర్ణోద్ధరణ జరగగా, నూతన ఆలయం పుష్కరాల సమయం వరకు సిద్ధమవుతుందని అన్నారు. ప్రధాన ఆలయం మినహా చుట్టు ఆలయాలకు, అమ్మవారి ఆలయం జీర్ణోద్ధరణకు అనుజ్ఞ తీసుకోవడం జరిగిందని తెలిపారు.

రాతి శిలలతో నూతన నిర్మాణాలు ఉండనున్నాయని, ప్రజలకు పూర్తి సౌకర్యవంతంగా ఉండేలా ఆలయాన్ని పునర్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. నూతన ఆలయంలో చుట్టు ఆలయాల సన్నిధిలో ఎవరున్నారనేది భక్తులకు అర్థమయ్యే ఆళ్వారులు, ఆచార్యులను ఉంచడం జరుగుతుందన్నారు. ఆలయ నిర్మాణ పనుల సమయంలో భక్తులు సహకరించాలని, శ్రీరామచంద్రస్వామి దివ్యమూర్తుల దయ ఎల్లప్పుడు మనపై ఉంటుందన్నారు. వారి ఆలయాన్ని తీర్చిదిద్దుకునే అరుదైన ఘట్టాన్ని మనం ఇప్పుడు చూడబోతున్నామని, భవిష్యత్తులో భవ్య రామాలయం మనకళ్ల ముందు సాక్షాత్కరం కానుందన్నారు.

# హైకోర్టులో దొంతికుంట సంచలనం

మొదటి పేజీ తరువాయి..

పొరుగున దీనికి ఆనుకుని ఉండే పిటిషనర్(మోహనరావు) ల్యాండ్ కి ఎటువంటి నష్టం జరగదని అందులో జిపి స్పష్టం చేశారు. రూ.5కోట్ల ప్రాథమిక అంచనాలతో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి పాలనాపర మంజూరీలు ఉన్నాయని, పట్టణ ప్రజల సౌలభ్యం నిమిత్తం ఈ అభివృద్ధి చేపట్టామని కోర్టుకు వారు విన్నవించారు. బఫర్‌జోన్ లోకి ప్రవేశించే అవసరం లేనందున ఇక్కడ పరిహారం చెల్లింపు ప్రస్తావనే లేదని తేల్చిచెప్పారు. దీంతో న్యాయమూర్తి ఈమేరకు కేసుని డిస్పోజ్ చేశారు. అధికారులు చెబుతున్న దానికి విరుద్ధంగా ఏదేని చర్యలు క్షేత్రస్థాయిలో ఉత్పన్నమైతే మాత్రం తిరిగి టెరిటోరియల్ ద్యురిడిక్షన్ లో తిరిగి న్యాయ సహాయం కోరవచ్చని ఆ తీర్పులో పిటిషనర్‌కి స్వేచ్ఛనివ్వడం కొసమెరుపు.

# అనుమానస్పద స్థితిలో తండ్రి, కూతురు మృతి

మొదటి పేజీ తరువాయి..

స్థితిలో చనిపోయి ఉండటంతో కాలనీ వాసులు టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. రాముతో పాటు పెద్ద కూతురు దివ్య( 5) చనిపోయి ఉన్నారు. రాము భార్య రమ్య, చిన్న కూతురు రితిక(3) అపస్మారక స్థితిలో ఉండటంతో వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలంలో రక్తపు ఆనవాళ్లవి ఉండడంతో హత్యా?, ఆత్మహత్యా? అనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు. ఘటనపై ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అశోక్ ను పార్టీ నుండి బహిష్కరిస్తున్నాం

**సిపిఐ(ఎంఎల్)**

**న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ**

బయ్యారం,ప్రభాతవార్త,ఏప్రిల్ 26



సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సమావేశం కామ్రేడ్ ఎం.రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.రాష్ట్ర కమిటీ సభ్యులలో మొత్తం 9 మందిలో ఒకరు సమావేశానికి హాజరు కాలేదు.మిగిలిన ఎనిమిది మంది రాష్ట్ర కమిటీ సభ్యులలో ఆదివారం ఐదుగురు మెజార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.రాష్ట్ర కార్యదర్శి అశోక్ పార్టీ నిర్మాణం నిబంధనలకు వ్యతిరేకంగా కమిటీలో ఎలాంటి చర్చ, నిర్ణయం లేకుండా కే.అనంత రెడ్డి,ఎస్కే. మదార్,బి.రాంసింగ్ లను అర్థం,పర్థం లేని ఆరోపణలతో పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించడం మమ్మల్ని ఆశ్చర్యానికి గురిచేసింది.దాన్ని తీవ్రంగా పరిగణిస్తూ సమావేశం సుదీర్ఘంగా చర్చించి రాష్ట్ర కార్యదర్శి పదవి నుండి,పార్టీ నుండి అశోక్ ను బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శిగా గత ఆరు నెలలుగా పార్టీ నిర్మాణాన్ని,నిబంధనలని లెక్కచేయకుండా ఒంటెద్దు పోకడలతో,వ్యక్తిగత నిర్ణయాలతో పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ పార్టీ ప్రతిష్టను దిగజారుస్తున్నారని తెలిపారు.పార్టీని కాంగ్రెస్ పార్టీకి అనుచర వర్గంగా తయారు చేయడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నాడు.. గత పంచాయతీ ఎన్నికలలో తను నివాసం ఉంటున్న గ్రామం గురిమెళ్ల (పార్టీ సెంటర్)లో కాంగ్రెస్ తో ఎన్నికల పొత్తు పెట్టుకున్నాడు ఆధారాల్లేని ఆరోపణలతో పార్టీని భ్రష్టు పట్టించే చర్యలకు అశోక్ దిగినందుకు ఈయన పార్టీకి ద్రోహం తలపెట్టినందున అశోక్ ను రాష్ట్ర కార్యదర్శి పదవి నుండి,పార్టీ నుండి మెజార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుల అశోక్ ను బహిష్కరిస్తున్నామని మీడియాకు తెలిపారు.పార్టీ కార్యకర్తలు, శ్రేణులు ఎలాంటి గందరగోళానికి గురికావద్దని,అశోక్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను, మోసపూరిత మాటలను నమ్మవద్దని తెలియజేస్తున్నామన్నారు.

# మరిపెడ మున్సిపల్ కార్యాలయంలో జనాభా లెక్కల స్వీయ గణన ఆరంభం

మరిపెడ, ఏప్రిల్ 26 (ప్రభాత వార్త):



మరిపెడ మున్సిపల్ కార్యాలయంలో "భారత జనగణన 2027 – తెలంగాణలో జనాభా లెక్కలు" స్వీయ గణన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనగణన ప్రతి పౌరునికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలంటే ఖచ్చితమైన జనాభా లెక్కలు అవసరమని తెలిపారు. స్వీయ గణన విధానం ద్వారా ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవడం వల్ల పారదర్శకత పెరుగుతుందని, సమగ్ర సమాచార సేకరణకు ఇది ఎంతో దోహదపడుతుందని అన్నారు. ప్రతి కుటుంబం మరుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. అధికారులు అందిస్తున్న మార్గదర్శకాలను పాటిస్తూ ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మెరుగు రాము, మాండన్ కాంతమ్మ కరణ్ సింగ్, గుగులోత్ నీలా లచ్చిరాం, తిరుపతి, జియో రమేష్, పానుగోతు రాములు, బేబీ రవి పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.జనగణన 2027 స్వీయ గణన కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో మరింత సమర్థవంతంగా అమలై, భవిష్యత్ ప్రణాళికలకు బలమైన పునాది వేస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కొత్తగూడెం గ్రామ శివారులో మొక్కజొన్న చేను దగ్ధం విద్యుత్ ప్రమాదం కాదు

**విద్యుత్ శాఖ డిఈ కోటేశ్వరరావు**

బయ్యారం,ప్రభాతవార్త,ఏప్రిల్ 26.



బయ్యారం మండలం కొత్తపేట సెక్షన్ కొత్తగూడెం లింగగిరి గ్రామ పరిసర ప్రాంతాల్లో శనివారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో మొక్కజొన్న చెనుల్లో జరిగిన అగ్ని ప్రమాదం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వల్ల జరిగిందని కొన్ని పత్రికలు తప్పుడు వార్తలు ప్రచురించాయి.ఈ ప్రమాద ఘటనను పరిశీలించడానికి టీజీఎంపిడిసిఎల్ విద్యుత్ శాఖ డిఈ కోటేశ్వరావు వారి సిబ్బంది సంఘటన స్థలాన్ని ఆదివారం పరిశీలించారు.మొక్కజొన్న చెనుల్లో మంటలు సంబవించిన ఆ సమయంలో ఆ ప్రాంతంలో రైతుల వ్యవసాయ క్షేత్రకు విద్యుత్ నిలిపివేయడం జరిగిందని,అందువల్ల విద్యుత్ లైన్లు,విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వల్ల ఎటువంటి మంటలు చెలరేగలేదని,విద్యుత్ ప్రమాదం వల్ల ఈ ఘటన జరగలేదని,ప్రమాదవశాత్తు మంటలు ఏర్పడి ఉండవచ్చు అని విద్యుత్ అధికారుల ఎంక్వయిరీలో తేలినట్లు వారు తెలిపారు.కొందరు కావాలని విద్యుత్ శాఖపై లేనిపోని తప్పుడు ఆరోపణలు చేయటం సరికాదని అన్నారు. ఎడిఈ రమేష్,ఏఈ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన ఆదర్శ నాయకుడు నరసింహారావు

**సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారధి**

గార్ల, ఏప్రిల్26 ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మహబూబాబాద్ జిల్లా నాయకులు, నిబద్ధత కలిగిన పోరాట యోధుడు, ఆదర్శ నాయకులు పోతుల నరసింహారావు ఆయన మరణం పార్టీకి తీరని లోటని సిపిఐ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. విజయ్ సారధి అన్నారు. ఆదివారం గార్ల మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న అధ్యక్షతన పోతుల నరసింహారావు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ సారధి మాట్లాడుతూ, నరసింహారావు గారు నిజాయితీకి, క్రమశిక్షణకు మారుపేరని కొనియాడారు. చివరి శ్వాస వరకు ఎర్రజెండాను వీడకుండా, ప్రజల పక్షాన నిలబడి పోరాట మార్గంలో సాగిన ఆయన జీవితం ఆదర్శనీయమని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తపించిన మంచి మనసున్న నాయకుడని కీర్తించారు. అనంతరం ఘనంగా నివాళులర్పించారు. ఈ సంస్మరణ సభలో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ జంపాల, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మండా రామ గౌడ్, సిపిఐ సీనియర్ నాయకులు కట్టెబోయిన బిక్షం, పల్లె పోయిన లింగయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గార్ల మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ సక్రు, ప్రముఖులు వజ్రం నాగేశ్వరరావు, పోతుల నరసింహారావు కుటుంబ సభ్యులు పోతుల బుజ్జి బాబు, పిడమర్తి ప్రసాద్, రాగం రమేష్, ధూపాటి జనార్దన్, ధారావత్ వీరన్న, రాగం సత్యనారాయణ, కట్టెబోయిన పిచ్చయ్య, పొన్నం వెంకన్న తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, మిత్రులు, తదితరులున్నారు.

## రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా శీలం పకీరమ్మ

తల్లాడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



కొత్తగూడెంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్రమహా సభల్లో కుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం పకీరమ్మను సహాయ కార్యదర్శిగా ఎంపిక చేశారు. శీలం పకీరమ్మ ఐద్వా కమిటీతో పాటు మండల కమిటీలో కూడా కీలకంగా వ్యవహరించే వారు. ఆమె భర్త శీలం సత్యనారాయణరెడ్డి సత్తుపల్లిడివిజన్ కార్యదర్శిగా పనిచేస్తుండగా పకీరమ్మ కూడా సిపిఎం దాని అనుబంధ సంఘాల్లో కీలకంగా పనిచేస్తుండటంతో రైతు సంఘం రాష్ట్ర కమిటీలో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు.చీ

## రూ. 20 వేల ఆర్థిక సహాయం

తల్లాడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడికి కానిస్టేబుళ్ళు రూ. 20 వేల ఆర్థిక సహాయం చేశారు. హమాలి పనిచేసి జీవనం గడిపే షేక్ యాకుబ్ పాషా రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స తీసుకుంటుండగా కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న కానిస్టేబుళ్ళు ఆర్థిక సహాయం చేసి ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గాదె రంజిత్, కె. రాంప్రసాద్, డి. ముత్యాలరావు, పి.ప్రసాద్ పాల్గొన్నారు.

## వరుస చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగల అరెస్టు

భద్రాచలం,క్రైమ్ ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలో వరుస చోరీలకు పాల్పడుతున్న షేక్ దారుక్ బాబా, మయ్యేటి పవన్ కల్యాణ్ అనే ఇద్దరు వ్యక్తులను ఆదివారం భద్రాచలం పోలీసులు అరెస్టు చేశారు. పట్టణ సీఐ నాగరాజు తెలిపిన




వివరాల ప్రకారం.... కూనవరం రోడ్డులో ఆదివారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు పారిపోతుండగా వారిని పట్టుకొని పోలీసు స్టేషన్‌కు తరలించి విచారించారు. దీంతో వీరు గత కొంత కాలంగా భద్రాచలం, బూర్గంపాడు మండలాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. వీరిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. అలాగే వీరి వద్ద నుంచి వెండి వస్తువులతో పాటు ఒక మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సీఐ నాగరాజు, ఎస్సై శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు.




## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ వ్యక్తి మృతి

నేలకొండపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



అతివేగంగా వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు అదుపు తప్పి పల్టీ కొట్టి బోల్తా పడిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చెరువుమాదారం గ్రామానికి చెందిన యడవల్లి నాగేశ్వరరావు (52) అనే వ్యక్తి ఆదివారం ఉదయం ట్రాక్టర్ మరమ్మత్తు పనుల నిమిత్తం వెళ్లి పని పూర్తి చేసుకుని తిరిగి వచ్చే క్రమంలో చెరువుమాదారం బుద్దారం రహదారి పై అదుపు తప్పి పల్టీ కొట్టి బోల్తా పడినట్లు గ్రామస్తులు చెప్పారు. దీంతో తీవ్రంగా గాయపడిన నాగేశ్వరరావును హుటాహుటిన నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు రాగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. సమాచారం అందుకున్న నేలకొండపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# భానుడి భగభగ..జీవాల విలవిల..!!

### మూగజీవాల రోదన.
### పెరుగుతున్న ఎండ వేడిమి.
### చల్లని పానీయాల వైపు జనం మొగ్గు.

ఏన్కూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :

ఎండలు రోజు రోజుకు దంచి కొడుతున్నాయి.ఎండ వేడిమిని తాళలేక మూగ జీవాలు పడుతున్న రోదన చూడనలవి కాకుండా ఉంది..నీరు లభ్యం కాక గొం తెండి పరితపిస్తున్నాయి.మండలంలో ఉన్న కోతులు..వీధిలో తిరిగే కుక్కలు పశుపక్ష్యాదులు..తదితర మూగజీవాలు ఇండ్లల్లోకి..వీధిలోకి వెళ్లి దాహం తీ ర్చుకుంటున్నాయి.గ్రామాలలో ఉన్న కోతులు ఇండ్లల్లో చొరబడి ఆహార పదా ర్థములను..కాకుండా వాటర్ బాటిళ్లు..గ్లాసులను కూడా లాక్కొని దాహం తీ ర్చుకుంటున్నాయి.కొన్ని పక్షులు నీటి నల్లెలు దగ్గరికి వెళ్లి దాహాన్ని తీర్చుకుం టున్నాయి.గొర్రెలు..మేకలు.. గేదెలు గ్రామ శివారులలో చెట్ల కింద సేద తీరడ ము కనిపించింది.రానున్న రోజుల్లో తీవ్రతకు ఆ దృశ్యం అద్దం పట్టింది

**.పెరుగుతున్న ఎండ వేడిమి..**


వేసవి ఎండ..వేడిమి నానాటికీ అధిక అవుతుంది.ఎండ తీవ్రత ఇప్పటికే సు మారు 40 డిగ్రీల సెల్సియస్ కు చేరుకుంది.ప్రజలు ఎండ తీవ్రతకు తాళలేక ఉదయం 11 :00 గంటలు దాటితే ఇంటి నుండి బయటకు రావడానికి జం కుతున్నారు.పిల్లలు..వయోవృద్ధులు..దంచి కొడుతున్న ఎండకు దడిసి బయ టకు రావడం లేదు.ఎండకి వస్తే వడ దెబ్బ తగులుతుందని భయపడుతున్నా రు..నీరు లభించక పశుపక్ష్యాదులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి.ఉద యం 9:00 గంటలకు సూర్యుడు ప్రతాపం మొదలైతే..సాయంత్రం 6:00 గం టల వరకు ఎండ ఉండడంతో జనం బెంబేలెత్తుతున్నారు.ఎండ వేడిమికి జ నం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.పగటి వేళల్లో జనం బయటకు రావాలంటే నే భయపడుతున్నారు.అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రాని పరి స్థితి..రహదారులన్నీ మధ్యాహ్నం నుండి నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నా యి.గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి ఎండ తీవ్రత అధికంగానే ఉందని చె ప్ప వచ్చు.పగలంతా వేడెక్కిన భూమి..రాత్రి అయితే స్లాబ్..రేకుల నుండి వ చ్చే వేడిమికి సెగకు ఇళ్లలోనూ ఉండలేక ప్ర జలు నానా ఇబ్బందులు పడుతు న్నారు.ఇప్పుడే ఎండ వేడిమి ఈ విధంగా ఉంటే..మే..జూన్ నెలలో మరింత అధికమయ్యే అవకాశం ఉంది.చెరువుల్లో..కుంటలలో ఇప్పటికే నీరు ఇంకి పో యి.

**పేదోడి ఫ్రిడ్జి కి డిమాండ్..**

ఎండాకాలం వచ్చిందంటే పేదోడి ఫ్రిడ్జి (కూజా..కుండ )కీ డిమాండ్ అధికంగా ఉంటుంది.మట్టితో తయారుచేసిన ఈ కుండలు కూజాలను కొనడానికి పేద.. ధనిక అనే తేడా లేకుండా అందరూ వస్తున్నారు.మట్టితో తయారు చేసినకుం డల్లోని నీరు తాగితే ఆరోగ్యానికి మంచిదని ధనికులు సైతం వీటిని కొనుగో లు చేస్తున్నారు.ఒక్కొక్కటి కుండ సైజును బట్టి 250 రూపాయల నుంచి 45 0 రూపాయల వరకు విక్రయిస్తున్నారు.మట్టి బాటిళ్లు..కూజాలను కూడా కొ నుగోలు దారుల అభిరుచులకు అనుకూలముగా తయారు చేసి విక్రయిస్తు న్నారు.

**ఎండ వేడిమికి ప్రత్యామ్నాయ దిశగా ప్రజలు..**

రాబోయే రోజుల్లో తాగు నీటికి చాలా తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితు లు ఉంటాయి.ప్రస్తుతానికి త్రాగు నీటి సమస్య అంతగా లేకున్నా..రాబోయే రోజుల్లో తీవ్రమయ్యే అవకాశం ఉంది.దాహం తీర్చుకోవడానికి ప్రజలు చల్లని పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు.మధ్యాహ్నం సమయంలో చల్లని చెరుకు రసం..కూల్ డ్రింక్ షాపులు..ఐ స్ క్రీమ్ పార్లర్లు కిటకిటలాడుతున్నా యి.నిమ్మకాయ సోడా..జ్యూస్..లస్సీ తో పాటు వివిధ రకాల పండ్ల రసాలు.. పానీయాలు..చల్లని మజ్జిగ తాగుతున్న దృశ్యాలు కనిపించడం సర్వసాధార ణమైంది.ఎండకు అనుగుణంగా చల్లని చెరుకు రసం..దుకాణాలు వీధి వీధి లో కనిపిస్తున్నాయి.వీటిని తాగడానికి ప్రజలు తరలి వెళ్లుతున్నారు.పుచ్చకా యలు..కర్బూజాలకు మంచి డిమాండ్ పెరిగింది.సీజన్ కు అనుగుణంగా పు చ్చ కాయలు..కర్బూజాల ధరలు కూ డా గణనీయంగా పెరిగాయి.గతంలో కి లో 40 రూపాయలు ఉన్న ధర నేడు ఏకంగా 100 రూపాయలకు విక్రయిస్తు న్నారు.









## గణేష్ రియల్ ఏస్టేట్ వ్యాపారి 33 కోట్లకు దివాళా పిటిషన్

ఖమ్మం టౌన్ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

ఖమ్మం పట్టణానికి చెందిన కొండపల్లి గణేష్ రూ.33 కోట్ల 5 లక్షల 95 వేల కు స్థానిక ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం తనను దివాలాదారుని గా ప్రకటించమని కోరుతూదివాళా పిటిషన దాఖలు చేశారు. కేసులో మొత్తం 95 మందిని రుణదాతలను ప్రతి వాదులుగా చేర్చి, తనగణేష్ రియల్ ఏస్టేట్ వ్యాప్నారలో ఒడుదోడుకులతో పాటు అదిక వడ్డిలకు రుణాలు తీసుకోవడంతో వ్యాపారంలో నష్టాలు రావడంతో పాటు ఈ మధ్యకాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం సరిగా నడవకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నందున ప్రతివాదుల నుండి అధిక వడ్డిలకు అప్పు తెచ్చి అప్పులు చెల్లించే పరి స్థితి లేకపోవడంతో దివాలాదారునిగా తనను ప్రకటించాలని కోరుతూ తన న్యాయవాది ద్వారా కోర్టులో దివాళా పిటిషన దాఖలు చేశారు.

## వినోబానగర్ ప్రాంత పంట చేలల్లో అగ్నిప్రమాదం

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 26:

మండల పరిధిలోని వినోబానగర్ గ్రామ సమీపంలో ఉన్న పంట చేలల్లో ప్రమాదవశాత్తు ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ పరిధిలో రైతులు మొక్కజొన్న, మిరప, పామాయిల్ వంటి పంటలను సాగు చేశారు. కొంతమంది రైతులు పామాయిల్ తోటల్లో అంతర పంటగా మొక్కజొన్నను సాగు చేయడం జరిగింది. మొక్కజొన్న పంట తరుణం అనంతరం రైతుల ఇళ్లకు పంట చేరడంతో చేలల్లో మొక్కజొన్న బెరడు మాత్రమే మిగిలింది. ఎండల తీవ్రత ఎక్కువ కావడంతోపాటు ప్రమాదవశాత్తు ఎండిన మొక్కజొన్నలో నిప్పు పడిన కారణంతో మంటలు వ్యాప్తి చెందాయి. అదే ప్రాంతంలో ఎక్కువ విస్తీర్ణంలో మొక్కజొన్న వేయడం, చేలల్లోనే ఎండిన బెరడు ఉండటంతో మంటలు ఆ ప్రాంతం అంతా ఒక్కసారిగా వ్యాప్తి చెందాయి. మంటలను ఆర్పేందుకు సమాచారం అందుకున్న కొత్తగూడెం ఫైర్ ఇంజన్ ఆ ప్రాంతానికి వచ్చినా కానీ, అటువైపు దారులు లేకపోవడంతో సకాలంలో అక్కడికి చేరుకోలేకపోయింది. అగ్ని ప్రమాదం కారణంగా పక్కనే ఉన్న పామాయిల్, మిరప తోటలకు నష్టం వాటిల్లింది. సంఘటనా స్థలాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ గంగావత్ నవీన్, విద్యుత్ శాఖ లైన్మెన్ భాస్కర్, గ్రామస్తులు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పంట పొలాలకు వెళ్లే ప్రాంతంలో అధికారులు దృష్టి సారించి రహదారుల నిర్మాణం జరపాలని, రైతులు, రైతు కూలీలకు సౌకర్యంతో పాటు ఇటువంటి ప్రమాదాలు జరిగిన సమయంలో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించండి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**
బడికి వెళ్లే వయసు వచ్చిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే జాయిన్ చేయాలని గొప్పలకు పోయి ప్రవేటు పాఠశాలలో చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని ఆర్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం వెంకట్ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆర్లగూడెం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలు వసతి గృహాల్లో మెరుగైన విద్యను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని విద్యార్థులకు అవసరమైన దుస్తులు భోజన సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని ఆశ్రమ పాఠశాలలోని చదువుతున్న విద్యార్థుల కోసం ఎన్నో పథకాలను




ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు రోజుకొక మెనూతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని ఆశ్రమ పాఠశాలలో అందిస్తున్నారని ఆయన తెలిపారు విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచన చేసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సేల్స్ మెన్ వీరాస్వామి డిప్యూటీ వార్డెన్ వెంకటేశ్వరరావు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి విద్య ప్రతి కుటుంబానికి సంక్షేమం

**- సంక్షేమ వారోత్సవ ర్యాలీ నిర్వహించిన నారాయణరావుపేట సర్పంచ్**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ వారోత్సవంలోభాగంగా ఆదివారం నారాయణరావు పేట ఆశ్రమ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో నారాయణరావు పేట గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కుంజా శ్రీనివాస్ పాల్గొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు విద్యార్థుల కోసం ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పథకాలు గురించి ప్రజలకు వివరించారు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సరియం వీరయ్య లచ్చిగూడేం మాజీ సర్పంచ్ ఇర్ప చంటి



కారం సీతారామయ్య సోందే చిట్టిబాబు ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా భద్రాచలం గోదావరి మాత నదిహారతి




**భద్రాచలం ప్రభాతవార్త:** పరాభవ నామ సంవత్సరం వైశాఖమాసం శుక్ల పక్షం దశమి నాడు భక్తుల కోలహాలం జై జై దానాలతో భద్రాచలం గోదావరి మాత నదిహారతి పురోహితుల మంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని రామ వజ్జల రవికుమార్ అన్నారు. ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో వైశాఖమాసం శుక్లపక్షం దశమి సందర్భంగా సాయంత్రం 6:00 గంటలకు భద్రాచలంలోని చిన్నారులతో ప్రత్యేక భజన కార్యక్రమం మరియు భక్తి గీతాలతో భక్తుల జైశ్రీరామయ నమః అని శ్రీరామ స్మరణతో గోదావరి నదికి భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు. అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులనే స్రుశింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన



చేశారని, పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయ నమః అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన అనంతరం ముందుగా సీతా



రామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన ఆనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. భద్రాచలంలో జరిగే నదీహారతి కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ సతీమణి మరియు కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, అశోక్, పావని, ఆర్ వి భద్రరావు, సతీష్ రెడ్డి, వేజెండ్ల కార్తీక్, ఫ్రెండ్స్ (నాన్ లోకల్) ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి శ్రీ రాఘవేంద్ర బట్టల షాప్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు. అంతకుముందు బూర్గంపాడు మండలం సారపాక శ్రీ చైతన్య పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విహారిక క్లాసికల్ డాన్స్ ను ప్రేక్షకులు వీక్షి ంచి ఆనందించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వరలక్ష్మి ్ర, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ శర్మ, కారంబరీ కృష్ణ శర్మ, రామాచార్యులు, ఫణి కుమార్ శర్మ, సత్య ప్రసాద్ శర్మ, తేజ శర్మ, స్వచ్ఛంద సంస్థలు, భద్రాద్రి కా మహారాజు ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఖమ్మం పోలీసు కమీషనర్

**భద్రాచలం, కల్చరల్ ప్రభాతవార్త:**



భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని ఆదివారం ఖమ్మం పోలీసు కమీషనర్ సునీల్‌దత్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సునీల్‌దత్‌కు వేద ఆశీర్వచనంతో పాటు తీర్థ ప్రసాదాలను దేవస్థానం ఏఈవో శ్రావణ్‌కుమార్ అందజేశారు. ఆయన వెంట భద్రాచలం సీఐ నాగరాజు, ట్రాఫిక్ ఎస్సై తిరుపతి, ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఫుట్‌బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపు

**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:**
భద్రాచలంలో ఫుట్‌బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపు మే ఒకటో తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఫుట్‌బాల్ క్లబ్ అధ్యక్షులు జకరయ్య తెలిపారు. ఈ క్యాంపులో ఏడు సంవత్సరాల పైబడిన బాల బాలికలందరూ పాల్గొనవచ్చని ఉపాధ్యక్షులు గోలి రవి, ముఖ్య సలహాదారు చలపతి, కోచ్ పవన్, సానికొమ్ము శంకర్‌రెడ్డి, వాసిరెడ్డి సాంబశివరావులు తెలిపారు.

## ఐటీడీఏలో గిరిజన దర్బార్..... తహసీల్దారు కార్యాలయంలో ప్రజావాణి

**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:** భద్రాచలం ఐటీడీఏ కార్యాయలంలో నేడు గిరిజన దర్బార్ నిర్వహించనున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాల్ తెలిపారు. ఈ దర్బార్‌కు అన్ని శాఖల ఐటీడీఏ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని, సంబంధిత యూనిట్ అధికారులు సకాలంలో దర్బార్‌కు హాజరు కావాలని పీవో రాల్ కోరారు. అలాగే భద్రాచలం తహసీల్దారు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంకు అన్ని శాఖల మండలస్థాయి అధికారులు హాజరవుతున్నందున ప్రజలందరూ తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సకాలంలో అందజేయాలని వారు కోరారు.

## హిందూ సమాజ ఐక్యతే లక్ష్యం


**– భద్రాద్రిలో హిందూ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ**

**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:** హిందూ సమాజ ఐక్యత లక్ష్యంగా నిర్వహించనున్న హిందూ సమ్మేళనం అధికారిక పోస్టర్‌ను ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రముఖులు డాక్టర్ కృష్ణచైతన్య, శివనాగస్వామి, కుంజా ధర్మ తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

వర్ధన్నపేట/ఏప్రిల్ 26 ప్రభాత వార్త



వర్ధన్నపేట మండలం వెంకట్రావు పల్లి గ్రామంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట మార్కెట్ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య,గ్రామ సర్పంచ్ కుల్లా పావని యాకాంతం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా , కాంటాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు ఆలయ ఛైర్మన్ ప్రభాకర్,మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న,ఏపీఎం రమణాచారి, మహేందర్, చిరంజీవి,నిర్వహుకులు లక్ష్మీ ్మ ,మహిళలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా మండలపార్టీ నూతన అధ్యక్షుడికి సన్మానం

వర్ధన్నపేట/ఏప్రిల్ 26 ప్రభాత వార్త



వ్ర్ధన్నపేట బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడి గా నూతనంగా ఎన్నికైన ఇల్లంద గ్రామానికి చెందిన అడుప రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసిన బీజేపీ శక్తి కేంద్రం ఇంచార్జ్ సట్ల అనిల్, బూత్ అధ్యక్షుడు వేల్పుల కార్తీక్, మూల రాము, యూత్ నాయకులు మైదం కన్నయ్య, మల్లెపాక రాకేష్, మచ్చ రాజు,తాండ్ర హరీష్, పసుల ప్రశాంత్,మల్లెపాక సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవం

వర్ధన్నపేట/ఏప్రిల్ 26 ప్రభాత వార్త



ఇల్లంద గ్రామంలో శ్రీ శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి 333 వ ఆరాధనా మహోత్సవంను విశ్వబ్రాహ్మణ కుల సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఇల్లంద గ్రామంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం లో భక్తి శ్రద్ధలతో బ్రహ్మంగారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు స్వామివారిని గ్రామములోని పురవీధుల గుండా ఊరేగించారు బ్రహ్మంగారు చెప్పిన విధంగా కలియుగంలో అనేక వింతలు విశేషాలు జరగబోవు కాలజ్ఞాన విశేషాలు చెప్పిన గొప్ప సంస్కర్త అని విశ్వబ్రాహ్మణ సభ్యులు కొనియాడారు కులమతాలు అంటరానితనంపై అవగాహన కల్పించి అందరూ ఒకటే అనే విషయాలు చాటి చెప్పిన మహానుభావుడని భక్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూజారి రాగి విశ్వరూప చారి ఆరాధన మహోత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహించగా గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మహిళా భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శంకు పెల్లి కుమార్ స్వామి , రామగిరి పూర్ణ చారి, దేవేంద్ర చారి, కనుక చారి మంచోజు సత్యనారాయణ, యాదగిరి, రాజన్న, సంతోష్ నాగరాజు, శ్రీనివాస్ ,రామ్మోహన చారి, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ కుల సంఘం సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభాతవార్త పర్వతగిరి:

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పించేందుకే ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రైతును రాజును చేయాలనేదే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని పర్వతగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని చౌటపల్లి గ్రామంలో రుద్రమదేవి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా స్థానిక సర్పంచ్ మట్టపల్లి వెంకటేశ్వరరావు ఉప సర్పంచ్ దుర్గేష్ లు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టెంకాయ కొట్టి



ప్రారంభించారు. ఈ సందర్భంగా జాటోత్ శ్రీనివాస్ నాయక్, పిన్నింటి అనిల్ రావులు మాట్లాడుతూ... రైతులు దళారుల చేతిలో దగావడి నష్టపోకుండా ప్రజా ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు. తాలు మట్టి గడ్డి రాకుండా ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చి నిర్వాహకులకు సహకరించాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ప్రభుత్వం కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ .. 2389 కామన్ గ్రేడ్ ..2369 లతో పాటు ప్రోత్సాహకంగా .. 500 బోనస్ ఇచ్చి రైతుకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చౌటపెల్లి, మూడెత్తుల తండా, అన్నారం సర్పంచులు మట్టపల్లి వెంకటేశ్వరరావు గాడపెల్లి మహేందర్ మూడు లకుపతి స్థానిక ఉప సర్పంచ్ పెసర్ దుర్గేష్, సీసీ గోలి కొమురయ్య వివో అధ్యక్షులు సరిత మల్లిక రజిత సెంటర్ ఇంచార్జ్ అరుణ వివోఏలు గుర్రాల విజేందర్ వార్డు సభ్యులు మాజీ ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ఉత్సాహభరితంగా సాగిన భద్రకాళి బద్వేశ్వరుల బ్రహ్మోత్సవాలు

ఏప్రిల్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఆదివారం ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం 0400 గంటలకు నిత్యాహ్నికం నిర్వహించి చతుస్థానార్చన తర్వాత అమ్మవారికి హరిద్రోత్సవం, బలి ఉత్సవం



నిర్వహించారు. ఆదివారం ఉభయదాతలైన తెలంగాణా గౌడ సంఘం వారి ఆహ్వానం మేరకు అనేక మంది గౌడ కులస్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ముందుగా అమ్మవారికి పట్టుబట్టలు, పూలు, పండ్లు అన్నీ శిరస్సు మీద ధరించి మేళతాళాలతో వేదమంత్రాలతో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారికి శోడషోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞ గైకొని స్నపనమండపంలోకి వచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం వందల మంది నారీమణులచే అమ్మవారికి కుంకుమార్చన జరుపబడింది. ఆ తర్వాత గ్రహమఖం, దుర్గాహెమం, లక్ష్మీ ్మ హోమాదులు జరుపబడ్డాయి. అటుపిమ్మట అమ్మవారికి హరిద్రోత్సవం, అమ్మవారికి బలి ఉత్సవం జరిగినది. ఈ రోజున గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ బొనగాని యాదగిరి గౌడ్ ఆధ్వర్యమున ఆదివారం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, యువజన సంఘం అధ్యక్షులు ఎరుకొండ పవన్ గౌడ్, కార్పోరేటర్ పోశాల పద్మస్వామి గౌడ్, మాజీ కార్పోరేటర్ నాగపురి సంజయ్ కల్పణ, రాష్ట్ర కార్యదర్శి కుమారస్వామి గౌడ్, చింత రమేష్ గౌడ్, దూలం రాజు నీరజ, బుర్ర శ్యాంగౌడ్, దూలం శ్రీనివాస్ మరియు వివిధ జిల్లాల నుండి అనేక మంది గౌడ ప్రముఖులు పాల్గొన్నారు. సాయంకాలం అమ్మవారికి అర్చనాదులు, సాయం ఔపానన, దీక్షా హెమం, బలిహరణ జరుపబడిన అనంతరం అమ్మవారిని భద్రకాళి మహాత్రిపుర సుందరిగా అలంకరించి రథసేవ జరిపారు. ఈ రథసేవ ఉమ్మడి వరంగల్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్వర్యంలో నిర్వహించబడింది. వందలాదిగా భక్తులు పాల్గొని అమ్మవారి రథాన్ని లాగుతూ భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. ఆహ్లాదకరమైన ప్రకృతి సిద్ధమైన వాతావరణంలో అమ్మవారి గుడిలో ఈ రథసేవ జరుగుతున్నంత సేపు భద్రకాళి శరణం మమ అనే నామ స్మరణతో దేవాలయ ప్రాంగణమంతా మారుమోగింది. ఆదివారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వర్రావు దంపతులు తదితరులున్నారు.

# ఐడీఓసిలో ఘనంగా వాసవి మాతా జయంతి వేడుకలు

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన సర్వీసులు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం వాసవి మాతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని వాసవి మాతకు పూల మాలలు వేసి.ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శాసన సభ్యులు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి నాడు అత్యంత వైభవంగా జరుపుకునే శ్రీ వాసవి మాత జన్మదినం ఎంతో పవిత్రమైనదని, పార్వతీ దేవి అవతారమైన వాసవి మాత అహింసా మార్గాన్ని అనుసరించి సమాజానికి శాంతి, సామరస్యానికి ప్రతీకగా నిలిచిన గొప్ప దైవం అని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాతా జయంతిని అధికారికంగా జరపాలని ప్రకటించడం చాలా సంతోషమని స్పష్టం చేశారు. ఇది సమాజానికి గౌరవప్రదమైన విషయం మాత్రమే కాకుండా, సమాజంలో అహింసా, ధర్మం, సామాజిక సమానత్వం వంటి విలువలను ప్రోత్సహించే సందర్భంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.జిల్లాలో వాసవి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణ ంలో నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ వాసవి మాత ఆశీస్సులు లభించాలని కోరుకుంటూ, శాంతి, ఐక్యత, అభివృద్ధి కోసం అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, మున్సిపల్ ఛైర్మన్ బుర్రా కొమురయ్య, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, కౌన్సిలర్లు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల కులదైవం వాసవి మాత జయంతి...

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 26 **ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల కులదైవం





వాసవి మాత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి, శ్రీ వాసవి అమ్మవారు కుసుమ శ్రేష్ఠి కుసుమాంబ దంపతులకు జన్మించిన సంతానం, దైవాంశ సంభూతురాలు, రాజు భారీ నుండి తనను తాను కాపాడుకోవడానికి ఆర్యవైశ్యుల ఆత్మగౌరాన్ని కాపాడుకోవడానికి తనతో పాటు 102 గోత్రాల వారిని హోమగుండం ఏర్పరచుకొని అగ్నిప్రవేశం చేశారు, అప్పుడు శ్రీ పరమేశ్వరుడు ప్రత్యక్షమై అమ్మవారిని అతనిలో ఐక్యం చేసుకున్నారు. ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా భక్తులు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి 50 కేజీల మల్లెపూలతో పూలాభిషేకం ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, నిర్వహించడంతో పాటు, భక్తులకు ప్రసాదాలు, అన్న ప్రసాదం కూడా ఏర్పాటు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత నెలకొనాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా నాయకురాలు పెండ్యాల రోజాలక్ష్మి మాలె రాజేష్ ఆధ్వర్యంలో జరిగింది. చలవాది రాజ్యలక్ష్మి, చిల్లంచర్ల అనిత, తాటికొండ స్వప్న, బిందు, మణి, భారతి, సంఘ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. వారు అమ్మవారి జీవితం నుండి ధర్మం, నిజాయితీ, త్యాగం వంటి విలువలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అమ్మవారి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.




# ఘనంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు

**- జయంతిని పునస్కరించుకొని సామూహిక కుంకుమ పూజలు**

**- కన్నుల పండుగగా గ్రామంలో అమ్మవారి నగరోత్సవం**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలంలో వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా మహాలక్ష్మి శ్రీ అమ్మవారి ఆలయంలో జయంతిని పునస్కరించుకొని సామూహిక కుంకుమ పూజలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించారు. చంద్రుగొండ ఇందిరమ్మ సెంటర్ లో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. సాయంత్రం 5 గంటల సమయంలో మహాలక్ష్మి శ్రీ అమ్మవారి దేవాలయం నుండి బస్టాండ్ సెంటర్, ఇంద్ర గాంధీ సెంటర్, పోలీస్ స్టేషన్, రావిచెట్టు బజారు, వరకు అమ్మవారి నగరోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు, మంగళ వాయిద్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో చంద్రగొండ మండల వాసవి క్లబ్ అధ్యక్షులు కుక్కడపు వీఎన్ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సంక వీఎన్ సునీల్ కుమార్, ట్రెజరర్ కుక్కడపు వీఎన్ ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు పసుమర్తి శేషగిరిరావు, ఆర్యవైశ్యులు దారా రత్నాకర్, లగడపాటి రంగారావు, కొదుమూరి సత్యనారాయణ, కుక్కడబు కిరణ్, సుధాకర్, కుక్కడుపు హరిబాబు, వనమా శ్రీనివాసరావు, చీదెళ్ల సతీష్, కంచర్ల కృష్ణ ప్రసాద్, కంభంపాటి ప్రభు, శ్రీరంగం గోపి, కుక్కడపు ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 333 ఆరాధన మహోత్సవాలు





**చంద్రుగొండ ప్రభాతవార్త:** మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 333 ఆరాధన మహోత్సవాలను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం చంద్రుగొండ అయ్యన్నపాలెం లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆరాధనోత్సవాలు నిర్వహించారు. లోక కల్యాణార్థం వీరబ్రహ్మేంద్రస్వామి వైశాక శుద్ధ దశమి ఆదివారం సజీవ సమాధి కేగిన రోజును పురస్కరించుకొని ప్రతిఏటా ఆరాధన మహోత్సవాలను ఘనంగా నిర్వహించటం ఆనవాయితీగా వస్తోందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వారాది సత్యనారాయణ మాట్లాడుతూ... భూత భవిష్యత్తు వర్తమానం కాలజ్ఞానం రచించిన గొప్ప మహనీయుడు వీరబ్రహ్మేంద్ర స్వామి అన్నారు. స్వామివారి చెప్పినట్లుగా ప్రపంచంలో అన్ని వింతలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వారాధి రామాచారి, రాముడు వెంకటాచారి, మిరియాల కృష్ణమాచారి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మమే ... మన ధర్మం...

**- దానిని మనమే కాపాడుకుందాం...**

**- శోభాయమానంగా హిందూ ఆత్మీయ సమ్మేళనం...**

**- కాషాయ జెండాలతో ఆకర్షణగా కొత్తగూడెం**

**- జై శ్రీరామ్ నినాదాలతో దద్దరిల్లిన ప్రకాశం స్టేడియం**

**- కంకణధారణ, తిలకంతో స్వాగతం పలికిన నిర్వాహకులు**

**- చిన్నారుల నృత్యాలు, గాత్ర గానం ప్రత్యేక ఆకర్షణ**



**కొత్తగూడెం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** హిందూ సమాజంలో ఐక్యత, చైతన్యం పెంపొందించే లక్ష్యంతో ఆదివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన హిందూ ఆత్మీయ సమ్మేళనం "జై శ్రీరామ్" నినాదాలతో మార్మోగింది. కాషాయ జెండాలు, బ్యానర్లతో స్టేడియం ప్రాంగణం కాషాయమయమైంది. గత పది రోజులుగా జిల్లా వ్యాప్తంగా పల్లెలు, తండాలు, కార్మికవాడల్లో నిర్వాహకులు విస్తృత ప్రచారం చేపట్టడంతో ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో హిందువులు తరలివచ్చారు. సభకు హాజరైన మహిళలు, పురుషులకు మహిళా వాలంటీర్లు నుదుట తిలకం దిద్ది, చేతికి కంకణం కట్టి స్వాగతం పలికారు. మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. ముఖ్యఅతిథిగా కీర్తి రాజారాం ప్రభుజీ, విశిష్ట అతిథిగా అరుణాచల స్వామీజీ హాజరుకాగా, ప్రధాన వక్త లింగం శ్రీధర్, మహిళా వక్త పెద్దాడు ఆశాలత హిందూ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లు, ఐక్యత ఆవశ్యకతపై ప్రసంగించారు. సనాతన ధర్మంమే మన హిందూ ధర్మం అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వక్తలు కొనియాడారు. "శాశ్వతమైనధర్మం ", లేదా "శాశ్వతమైన క్రమం" లేదా సనాతనిజం అనేది హిందూమతానికి ప్రత్యామ్నాయ పదం అని, ప్రధానంగా హిందూమతం యొ క్కనిర్దేశి తనామం (స్థానిక నామం)కి ఉపయోగించబడుతుందని అన్నారు. సనాతన ధర్మాన్ని అనుసరించే వ్యక్తిని సనాతనిగా సూచిస్తారని, ఈ పదం, కులం, వర్గం లేదా తెగతో సంబంధం లేకుండా, హిందువులందరిపై విధిగా ఉండే "శాశ్వత" లేదా సంపూర్ణమైన విధులను లేదా మతపరంగా నిర్దేశించబడిన పద్ధతులను సూచిస్తుందని చెప్పారు. భారత ఉపఖండంలోని చాలా మంది హిందువులు హిందూమతంలో ఒక విధమైన ఏకరూపతను తీసుకురావడానికి, తమను తాము సనాతనులు అని, అంటే ఖిశాశ్వత ధర్మాన్నిఖి అనుసరించేవారని పిలుచుకుంటారని, ఆర్య సమాజ్, బ్రహ్మ సమాజ్ వంటి మిషనరీలు, హిందూ సంస్కర్తలకు ప్రతిస్పందనగా , పండిట్ శ్రద్ధా రామ్ వంటి హిందూ సనాతనవాద సమర్థకులు 19వ శతాబ్దం నుండి హిందూమతాన్ని ఒక మతంగా సూచించడానికి ఈ పదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చారని చెప్పారు. సభకు ముందు సీతా ప్రసాద్ శిక్ష బృందం నృత్య ప్రదర్శనలు, శ్రీరామదాసు గాత్ర గానం అలరించాయి. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో డీఎస్పీ ఆదినారాయణ పర్యవేక్షణలో మూడు పోలీస్ స్టేషన్ల సీఐల నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు.







# తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కకి ఆర్య వైశ్యుల సన్మానం..

**- మండల కేంద్రంలో శ్రీ వాసవి మాత జన్మదిన వేడుకలు..**

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ధన్యవాదములు తెలిపిన మండల ఆర్యవైశ్య సంఘం**





**బోనకల్, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా "రాష్ట్ర పండుగగా" ప్రకటించింది. ప్రతి సంవత్సరం "వైశాఖ శుక్ల పక్ష దశమి" నాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభ్నుత్వ ఈ వేడుకలను నిర్వహించడం జరుగుతుంది అని తెలపడం జరిగింది.. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు అనగా ఏప్రిల్ 26న గో పూజ, అమ్మవారి జయంతి ఉత్సవాలు మరియు విశిష్ట పూజా కార్యక్రమాలు బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం రోడ్ నందు గల శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో ఆర్యవైశ్య సోదర సోదరీ మణుల భక్తి భావనలతో నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో భాగంగా గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు శ్రీ కనక దుర్గా అమ్మవారి ఆలయం లో బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం ధన్యవాదములు తెలుపుతూ పుష్ప గుచ్ఛం అందించి సన్మానం చేయడం జరిగింది. అలానే బోనకల్ పంచాయతీ కార్యాలయం వద్ద ఒక కూడలిని ఏర్పాటు చేసి అక్కడ మహాత్మా గాంధీ మరియు ఛత్రపతి శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఒక మెమొరాండం ఇవ్వడం జరిగింది...దీనికి ఉప ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించి కూడలి ని ( రింగ్) ఏర్పాటు చేసి అందులో మీరు కోరిన విధంగా విగ్రహాలను ఏర్పాటు చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది... ఈ యొక్క కార్యక్రమం లో బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెడే వెంకటేశ్వర రావు మరియు ఉపాధ్యక్ష ,కోశాధికారి మరియు కార్య వర్గ సభ్యులు ,ఆర్య వైశ్య సోదర సోదరీ మణులు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేశ్వరరావు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిపల్లి కిషోర్ బాబు , పాసంగులపాటి కోటేశ్వరరావు, రావినూతల సర్పంచ్ బద్రు నాయక్ , ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు , చావా వెంకటేశ్వర రావు ,తదితరులు ఉన్నారు...

# జనగణన విధుల్లో అంకితభావంతో పనిచేయాలి: ఎంపీడీఓ భాస్కర్ రావు

**- ముదిగొండలో తొలి విడత జనగణన శిక్షణ విజయవంతం**

ముదిగొండ ప్రభాతవార్త, ఏప్రిల్ 26:



మండల కేంద్రంలోని రైతు వేదికలో గత కొన్ని రోజులుగా నిర్వహించిన తొలి విడత జనగణన శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) భాస్కర్ రావు, శిక్షణ పూర్తి చేసిన ఎన్యూమరేటర్లకు నియామక ఉత్తర్వులు మరియు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కర్ రావు మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో జనగణన కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఎన్యూమరేటర్లుగా బాధ్యతలు స్వీకరించిన ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పారదర్శకతతో సమాచారాన్ని సేకరించి గణన ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడం ద్వారా మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. శిక్షణలో భాగంగా నేర్చుకున్న సాంకేతిక అంశాలు, ఫారాల నమోదులో పాటించాల్సి న జాగ్రత్తలను ఉపాధ్యాయులు పరస్పరం చర్చించుకున్నారు. రిసోర్స్ పర్సన్స్ అందించిన మార్గదర్శకాలు క్షేత్రస్థాయిలో ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శిక్షణనిచ్చిన రిసోర్స్ పర్సన్స్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "మే డే" విశిష్టతపై పాఠం.. స్టడీ సర్కిల్‌లో మాట్లాడుతున్న... పొన్నం



**బోనకల్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు "మే డే" ప్రాముఖ్యతపై వివరణాత్మకంగా పాఠం బోధించారు. 1848లో కారల్ మార్క్స్ రచించిన కమ్యూనిస్టు మేనిఫెస్టోలో "ప్రతి సమాజ చరిత్ర వర్గ పోరాటాల చరిత్ర" అని, "ప్రపంచ కార్మికుల్లారా ఏకమై పోరాడండి" అనే సందేశం కార్మికులకు మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. కార్మికుల ఐక్య పోరాటాల ఫలితంగానే 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందని, ఆ పోరాటాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం మే 1న ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి వెంకట అప్పారావు, కూచిపూడి మురళి, గుగులోతు నరేష్, సిఐటియు నాయకులు బోయినపల్లి వీరబాబు, బూర్గుల అప్పచారి తదితరులు పాల్గొన్నారు.

# మేడేపల్లిలో రూ.9 కోట్ల బీటీ రహదారులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ముదిగొండ ప్రభాతవార్త, ఏప్రిల్ 26:



ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామంలో రూ.9 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రహదారులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మెరుగైన రహదారులు ఎంతో అవసరమని పేర్కొన్నారు. రహదారి సదుపాయాలు మెరుగుపడితే రవాణా సౌకర్యాలు సులభమవడంతో పాటు గ్రామాల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతాయని అన్నారు. ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ఈ బీటీ రహదారుల నిర్మాణంతో మేడేపల్లి గ్రామ ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# కరీంనగర్‌లో సెలూన్ వ్యక్తిపై ఎస్ఐ దాడికి నిరసన

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 26:



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఖానాపూర్ లో సెలూన్‌కు వెళ్లిన స్థానిక ఎస్ఐ చందర్ తనను అన్నా అని పిలిచినందుకు రాములు అనే సెలూన్ వ్యక్తి నాయిబ్రాహ్మణునిపై దాడి చేసి, బూతులు తిట్టడాన్ని ఖండిస్తూ మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నల్ల బ్యాడ్జీలు ధరించి నాయి బ్రాహ్మణులు నిరసన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణుని పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం వైరా నియోజకవర్గ ఇంచార్జ్ మాడుగుల నాగరాజు, నాగేశ్వరరావు, ముద్దునూరి బుచ్చిబాబు, కడియాల నరేష్, వల్లోజు నాగరాజు, మార్కాపురం సురేష్, నిడికొండ నరసింహారావు, వల్లోజి లతీఫ్, కడియాల హరీష్, బీమా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ భద్రత పై వాహన దారులకు అవగాహన: సీఐ

గుండాల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:




మండల పరిధిలోని పస్రా క్రాస్ రోడ్ నందు వాహన దారులకు రోడ్డు భద్రత పై సర్కిల్ ఇనస్పెక్టర్శ్రీపతి తిరుపతి ఆదివారం అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని ,హెల్మెట్ తప్పని సరిగా ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి అన్నారు .మైనర్స్ కి వాహనాలు ఇవ్వకూడదని ,నెంబరు ప్లేట్స్ ఉండాలని లేనిచో చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు .సీటు బెల్ట్ ధరించాలని ,అతివేగం తో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడొద్దని సూచించారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం పట్టణంలోని బీఆర్ఎస్ వార్డు మెంబర్‌పై దాడికి యత్నం

**భద్రాచలం,క్రైమ్ ప్రభాతవార్త:** పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో కాలనీకి చెందిన ల్యాండ్ ని ఒక వ్యక్తి ఆక్రమిస్తుండగా, అట్టి విషయాన్ని స్థానికులుస్థానిక వార్డు మెంబర్ గోపి కి తెలపగా..స్పందించిన వార్డు మెంబర్ గోపి , విషయాన్ని తహసిల్దారుని కలిసి వివరించడం జరిగింది..జరిగిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, సాయిబాబా గుడి ప్రాంతంలో ఉన్న వార్డు మెంబర్ గోపి పై ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఐరన్ రాడ్డుతో దాడికి ప్రయత్నం చేయగా , అక్కడనుండి తప్పించుకుని పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేసిన వార్డ్ మెంబర్ గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రాష్ట్రంలో సమృద్ధిగా పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ సరఫరాకు నిల్వలు

**కొత్తగూడెం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** తెలంగాణలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ సరఫరాకు నిల్వలు సమృద్ధిగా ఉన్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఎటువంటి అపోహలకు గురి కావద్దని సూచించారు. రోజుకి 9,574 కిలోలీటర్ల పెట్రోల్, 14,457 కిలో లీటర్ల డీజిల్ మొత్తం 24 వేల కిలో లీటర్ల పైగా




పెట్రోల్, డీజిల్ లను బంకుల ద్వారా వాహనదారులకు పొస్తున్నట్లు తెలిపారు. అలాగే వినియోగదారులకు 2 లక్షల 22 వేల కు పైగా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేస్తున్నట్లు తెలిపారు. పెట్రోల్,డీజిల్ సరఫరా, గ్యాస్ డెలివరీ లపై పౌర సరఫరాల శాఖ టోల్ ఫ్రీ నెంబర్: 1967 ను సంప్రదించాలని కోరారు.

# చిన్న జీయర్ స్వామి దర్శనం

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీకి చెందిన రోజా రమణి నివాసానికి ఆదివారం చిన్న జీయర్ స్వామి విచ్చేశారు.ఈ సందర్భంగా శిష్యురాలు, వికాస తరంగిణి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు రోజామణి స్వామికి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేసి, చిన్న జీయర్ స్వామి మంగళాశాసనాలతో ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ, హిందూ సాంప్రదాయాలను గౌరవిస్తూ



వాటిని నిత్యజీవితంలో తప్పకుండా ఆచరించాలని భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ పెద్దమ్మతల్లి ఆలయాన్ని దర్శించుకున్న బీసీ కమిషన్ సభ్యుడు తిరుమలగిరి సురేందర్

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు (క్యాబినెట్ హోదా), ఉమ్మడి రాష్ట్ర ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ తిరుమలగిరి సురేందర్ ఆదివారం పాల్వంచ మండలం కేశవాపురం-జగన్నాథపురం గ్రామాల మధ్య ఉన్న శ్రీ పెద్దమ్మతల్లి ఆలయాన్ని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో రజనీకుమారి సిబ్బందితో కలిసి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించగా వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించిన సురేందర్, ఆలయ ప్రాంగణంలోని శ్రీ శివాలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పామర్తి అంకినీడు ప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షుడు మాదా శ్రీరాములు, జిల్లా జనరల్ సెక్రటరీ మహేష్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కౌడగాని శ్రీనివాస్ యాదవ్, గాజుల శ్రీనివాస్, కొత్తగూడెం టౌన్ అధ్యక్షుడు మహంకాళి భిక్షపతి, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు సమ్మెట



అప్పారావు, ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ శనగ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనా మహోత్సవం నిర్వహణ

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లి పంచాయతీ పరిధిలోని విరాట్‌నగర్‌లో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి 333వ ఆరాధనా మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఆదివారం ఆలయ పూజారి బ్రహ్మశ్రీ పెద్దోజా నాగాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని స్వామివారికి పూజలు చేశారు.మహోత్సవాల్లో భాగంగా వీరబ్రహ్మేంద్రస్వామి పతాకావిష్కరణ, గణపతి పూజ, అభిషేకాలు, పల్లకీ సేవ, మూలమంత్ర హోమ కార్యక్రమం, సజీవ సమాధి ఘట్టం వంటి విశేష కార్యక్రమాలను పూజారి బ్రహ్మశ్రీ ఆరిందాల యశ్వంత్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు వెయ్యిమంది భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేపట్టగా,అన్నదాన కార్యక్రమాన్ని కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలె



జానకిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నాంపల్లి వేణుగోపాలాచారి, సెక్రటరీ మోత్కురి రవీంద్రాచారి, కోశాధికారి జుజ్జురి ప్రభాకరాచారి, కాపర్తి వెంకటాచారి, బసవపాత్రుని తిరుపతి, కట్టుకోర్టుల సత్యనారాయణ, అక్కేనపల్లి వెంకటేశ్వర్లు, వద్దిపట్టి రాఘవాచారి, సీతారామాచారి,ధీగుట్ల వెంకటాచారి తదితరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాల్వంచలో 140వ మే డే పోస్టర్ ఆవిష్కరణ

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** 140వ మే డే కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పాల్వంచలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ, కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని,ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని,రూ.30 వేల కనీస వేతన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.అలాగే పని భద్రత, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు.అమెరికాలోని చికాగోలో కార్మికుల పోరాట ఫలితంగా సాధించిన హక్కులను ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం బలహీనపరుస్తోందని విమర్శించారు. స్వాతంత్రం వచ్చి దాదాపు 79 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ కార్మికులకు కనీస సౌకర్యాలు, భద్రత లేవని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని




ఆరోపించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కోసం ఉన్న పథకాలను కూడా క్రమంగా బలహీనపరుస్తున్నారని, కేవైసీ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ పాల్వంచ ఏరియా కార్యదర్శి మంకెన వెంకటేశ్వర్లు, ఎర్నం శ్రీను, కే నరసింహారావు, కే మల్లేష్, సంపత్, కె భాస్కర్, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ప్రజావాణికి అధికారులు తప్పక హాజరు కావాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**



సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ సమృద్ధిగా లభ్యం

**- భయాందోళనలు అవసరం లేదు...**

**కొత్తగూడెం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాపై ఎలాంటి కొరత లేదని, ప్రజలు అనవసర భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని పౌర సరఫరాల శాఖ అదనపు సంచాలకులుతెలిపారు. ఆదివారం నాడు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులతోపౌర సరఫరాల శాఖ అదనపు సంచాలకులు రోహిత్ సింగ్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో ఇంధన లభ్యతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం 83 పెట్రోల్ బంకులు ఉండగా, అన్ని బంకుల్లోనూ పెట్రోల్, డీజిల్ సరఫరా సాధారణంగా కొనసాగుతోందని తెలిపారు. కొంతమంది ప్రజలు అనవసరంగా భయాందోళనలకు లోనై ప్లాస్టిక్ కేన్లలో ఇంధనాన్ని నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించడం వల్ల తాత్కాలికంగా కొన్ని చోట్ల ఇంధనం త్వరగా అమ్ముడవుతున్నదని చెప్పారు. అయితే జిల్లాలో ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. సోమవారం నుండి ప్రభుత్వరంగ చమురు సంస్థలు అవసరమైన మేరకు పెట్రోల్, డీజిల్ సరఫరా పెంచేందుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్సీ కోదండరామ్‌కు శుభాకాంక్షలు...

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**




తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్టీలను ప్రజాసంఘాలను ఉద్యమ సంఘాలను ఉద్యోగ సంఘాలను వ్యక్తులను శక్తులను ఏకం చేసి ప్రపంచంలో ఏ ఉద్యమానికి లేని ఐక్యతను తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి తీసుకువచ్చి తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష రాష్ట్ర ఏర్పాటుకు మూల స్తంభంగా నిలిచిన మేధావి నిరాడంబరులు వివాదరహితులు తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కోదండరామ్ ని ఎమ్మెల్సీగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోదండరాం గారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పెద్దలు చట్టసభలలో తమ వానిని ప్రజా సమస్యలను వినిపించడానికి అవకాశం రావడం ఆనందదాయకం అని, ఉద్యమ రథసారథి కోదండరామ్ కి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణలో ఫెర్టిలైజర్, సీడ్స్, పెస్టిసైడ్స్ బంద్ పిలుపు



ఖమ్మం గాంధీచౌక్ ప్రభాతవార్త:

ప్రైవేట్ ఎరువుల కంపెనీల అన్యాయ విధానాలకు నిరసనగా సోమవారం నిర్వహించనున్న దేశవ్యాప్త బంద్‌కు సంఘీభావంగా తెలంగాణ రాష్ట్ర ఫెర్టిలైజర్, సీడ్స్, పెస్టిసైడ్స్ అసోసియేషన్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా డీలర్లు, వ్యాపారులు తమ దుకాణాలను మూసివేసి బంద్‌ను విజయవంతం చేయాలని అసోసియేషన్ నేతలు కోరారు.

**- కంపెనీల బలవంతపు విక్రయాలపై వ్యాపారుల ఆగ్రహం**

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి రామడుగు మనోహర్ రావు మాట్లాడుతూ ప్రైవేట్ ఎరువుల కంపెనీలు ఎరువులతో పాటు ఇతర ఉత్పత్తులను బలవంతంగా విక్రయించేందుకు ఒత్తిడి తెస్తున్నాయని ఆరోపించారు. ఈ విధానం వల్ల డీలర్లు ఆ ఉత్పత్తులను అమ్మలేకపోతున్నారు. ఫలితంగా లక్షలాది రూపాయల విలువైన మందులు, ఉత్పత్తులు దుకాణాల్లో నిల్వగా పేరుకుపోయి భారీ నష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారుల చర్యలు కూడా వ్యాపారులకు ఇబ్బందికరంగా మారుతున్నాయని, ఈ పరిస్థితుల్లో వ్యాపార వాతావరణం తీవ్రంగా దెబ్బతింటోందని వారు పేర్కొన్నారు.

**- మహారాష్ట్ర ఉద్యమానికి సంఘీభావం - బంద్‌కు సహకారం కోరిన అసోసియేషన్**

మహారాష్ట్ర ఎరువుల డీలర్ల అసోసియేషన్ చేపట్టిన నిరవధిక బంద్‌కు మద్దతుగా తెలంగాణలో ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ వెల్లడించింది. కంపెనీల వైఖరిలో మార్పు రావాలని, డీలర్ల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ బంద్‌కు రాష్ట్రంలోని అన్ని జిల్లాల వ్యాపారులు, అసోసియేషన్ సభ్యులు పూర్తిగా సహకరించి విజయవంతం చేయాలని పత్రికా ప్రకటనలో కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేషన్ పదాధికారులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.




## యువత భవిష్యత్తుకు దారి చూపే సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: తెలంగాణ రైసింగ్‌లో



భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ యూత్ అథారిటీ ఆధ్వర్యంలో ఇల్లందు సింగరేణి గోల్స్ అండ్ రన్స్ గ్రౌండ్‌లో 41 రోజుల గవర్నమెంట్ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, కోల్ ఇండియా ఫుట్‌బాల్ ప్లేయర్ జి. శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని, విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని సెల్ ఫోన్‌లకు పరిమితం కాకుండా మైదానాల్లో శిక్షణ పొందాలని, క్రమశిక్షణతో సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. ఈ మైదానంలో శిక్షణ పొందిన అనేక మంది యువకులు స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడ్డారని, ఇలాంటి అవకాశాలను ప్రతి విద్యార్థి, యువత వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 23వ మాజీ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, ఫుట్బాల్ కోచ్ చలమల రవిచంద్ర, సంతోష్ ట్రోఫీ క్రీడాకారుడు కాకేటి రాకేష్, క్రీడాకారులు కీర్తి రవి, యాసిన్, మాదాసు సుమన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో "కథా కార్యశాల"

**- ఉత్తమ రచనలు చేసిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేత**

ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో ఖమ్మం జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో ఈ నెల 25,26 తేదీలలో ప్రముఖ కథకులు, సాహితీవేత్త నామిని సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన " కథా కార్యశాల" విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ట్రస్మా అధ్యక్షులు గుర్రం కాంతారావు అధ్యక్షత వహించారు. ఈ నెల 25 వ తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి, ప్రముఖ కవి, విద్యావేత్త, ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు ప్రారంభించారు. సృజనాత్మకంగా, తమ స్వంత శైలిలో విద్యార్థులు కథలను ఎలా వ్రాయాలి.. అనే దానిపై నామిని సుబ్రహ్మణ్యం నాయుడు విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా దాదాపు 300 మంది విద్యార్థులు తమ ప్రతిభని కనబరిచారు. ఉత్తమ రచనలు చేసిన విద్యార్థులకు అతిథులు బహుమతులు, ప్రశంసా పత్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ సెక్రటరీ డాక్టర్ నామోజు బాలాచారి, ప్రొఫెసర్ పార్థీ సారధి, ట్రస్మా రాష్ట్ర కన్వీనర్ ఐ.వి. రమణారావు , జాషువా సాహిత్య వేదిక సెక్రటరీ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా ట్రస్మా కోశాధికారి నాసరయ్య , ఖమ్మం డివిజన్



ట్రస్మా అధ్యక్షులు జాఫర్ మతన్ , సెక్రటరీ డాక్టర్ కె. సూరిబాబు , కోశాధికారి మోహనరెడ్డి , ఖమ్మం డివిజన్ ట్రస్మా గౌరవ అధ్యక్షులు టి.వి. అప్పారావు , స్టేట్ అసోసియేటివ్ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, ప్రైవేట్ జూనియర్ కాలేజ్ సంఘం బాధ్యులు వీరారెడ్డి , చల్లా శేషగిరి , మరియు వివిధ పాఠశాలల కరెస్పాండెంట్ లు రవి మారుత్, శివ కృష్ణ, బి. సూర్య నారాయణ, చక్రధర్, జావేద్, చంద్రశేఖర్ రావు, సి. హెచ్. కార్తీక్, నానాజీ, సదన్ లాల్, నవీన్, శ్రీనివాస్, రమేష్, ప్రదీప్, ప్రకాష్ , తదితరులు పాల్గొన్నారు.



## మహ్మద్ జావేద్ సేవలు మరువలేనివి

**- జావేద్ సంతాప సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి, మంత్రి తుమ్మల**

ఖమ్మం ఏప్రిల్ 26, ప్రభాతవార్త:



ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ సేవలు మరువలేనివని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకుండా కూడా జావేద్ పార్టీ శ్రేయస్ కోసం ముందుండి నడిపించారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొనియాడారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఖమ్మం నగర మాజీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ సంతాప సభ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... పార్టీ శ్రేయస్ కోసం నిరంతరం శ్రమించిన మహమ్మద్ జావిద్ మన మధ్య భౌతికంగా లేకపోవడం బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీ అభివృద్ధి కోసం అవిశ్రాంతం శ్రమించిన



మహనీయుడు అని కొనియాడారు. జావిద్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జావిద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కమిటీల అద్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , సహేల కుర్రత్ , సబాహత్, శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు నాయుడు సత్యనారాయణ, రాయల నాగేశ్వరరావు, శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సి పి ఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ముక్తార్ జోహరా, నగర కమిటీ అధ్యక్షులు దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, పుచ్చకాయల వీరభద్రం , బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, మిక్కిలినేని మంజుల నరేందర్, మహ్మద్ ముస్తఫా రపేదాబేగం , కమర్తపు మురళీ, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు మానుకొండ రాధాకిషోర్, సుభాష్ యాక్రా, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు బి యచ్ రబ్బానీ మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు, నగర కాంగ్రెస్ కమిటి కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్‌గా నియామకం అయిన టి.ఎస్. దివాకర్

ఖమ్మం టౌన్, ప్రభాతవార్త ఏప్రిల్ 26:




డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందించించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాలువతో సన్మానించారు.



# పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన మున్నూరు కాపు సంఘం నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 26:**
పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల మున్నూరు కాపు సంఘం నాయకులు కలిశారు. మణుగూరులో మున్నూరు కాపు కళ్యాణ మండపానికి పూర్తిగా సహకరించినందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తొ లుత మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ కు అదనపు నిధులు ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే పాయంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్, గువ్వా రాంబాబు, గోపిశెట్టి శివయ్య, మర్రి సారంగపాణి, ఊట్కూరు సత్యనారాయణ, బేతంచర్ల వెంకటేశ్వర్లు, గాజుల పూర్ణచంద్రరావు, పోట్ల ముత్తయ్య, మీసాల దుర్గారావు, మేడ నాగేశ్వరరావు, మాదాసు సాయిబాబా, బత్తిని రామచందర్, గాండ్ల మల్లయ్య, బడే రామ్మోహన్,



తూపూడి శ్రీనివాస్, మిరియాల భాస్కర్, శ్రీకాంత్, రామకృష్ణ, అడబాల ప్రవీణ్, అమూల్ శ్రీనివాస్, పూజారి చందు, సత్యంబాబు, ఆకుల నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# మేడేను జయప్రదం చేయాలి

**- టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్ రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 26:**
మేడేను జయప్రదం చేయాలని, చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి కోరారు. ఆయన ఆదివారం మేడేకు సంబంధించిన పోస్టర్లను స్థానిక టి యు సి ఐ కార్యాలయం దగ్గర ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై, యుద్ధ భారాలకువ్యతిరేకంగా పోరాడాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో



పి. సంజీవరెడ్డి, బత్తుల. వెంకటేశ్వర్లు, వి. జానయ్య, సతీష్, వంశీ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యాండ్ బోర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 26:**
పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం మణుగూరు మున్సిపాలిటీలో లోని నేరెళ్ల చెరువు కట్టపై ముత్యాలమ్మ తల్లి ఆలయవద్ద నూతన హ్యాండ్ బోర్ ను ప్రారంభించారు. తొలుత స్థానిక రైతులు నూతన పశు వైద్యశాల ఏర్పాటు, బతుకమ్మ ఘాట్ వద్ద విద్యుత్ సౌకర్యం, సీసీ రోడ్ల నిర్మాణం కొరకు ఎమ్మెల్యే పాయంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాతూరి వెంకన్న, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, కురం రవి, క్రిష్ణ,



మహిళా నాయకులు, స్థానిక రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల వ్యతిరేక పార్టీలు కాలగర్భంలో కలిసిపోయారయి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**

**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 26:**
కమ్యూనిస్టులను ఏదో చేస్తాం, అంతు చూస్తాం అన్న పార్టీలు, నాయకులు కాలగర్భంలో కలిసిపోయాయరని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషాఅన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామపంచాయతీలో ఆదివారం నిర్వహించిన 16 వ మండల మహాసభ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు తోగటి వీరభద్ర చారి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ప్రజా సమస్యల పోరాటంలో అమరులైన నాయకులకు సంతాపం ప్రకటించారు. కార్యక్రమానికి మండల కార్యదర్శులు పద్మనాభరాజు, పురుషోత్తం అధ్యక్షత వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ సమసమాజ స్థాపనే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని అన్నారు. పేదవాడు ఉన్నంతవరకు ఎర్రజెండా పోరాటం కొనసాగుతుందన్నారు. కమ్యూనిస్టులను అంతం చేస్తామన్నా పార్టీలు, నాయకులు కాలగర్భంలో కలిసిపోయారన్నారు. దేశంలో విద్య, వైద్యం పేదలందరికీ అందుబాటులోకి రాలేదని, భూస్వామ్య, రాజరిక వ్యవస్థల నుంచి విముక్తి ఎర్రజెండా పోరాట ఫలితమే అన్నారు. ఎన్నికలు మాత్రమే లక్ష్యం కాదని, సామాజికఆర్థిక సమానత్వమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి మనిషి జీవించడానికి అవసరమైన ఉండటానికి



ఇల్లు, తినడానికి తిండి హక్కులుగా లభించాలన్నారు. ఆరుగాళ్లను కష్టపడి పండించే రైతులకు గిట్టుబాటు ధరను ప్రభుత్వాలు కల్పించాలని, పట్టాలు లేని భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, అర్హులందరికీ పింఛన్లు అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తోందని అయన విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ పినపాక మండలం ప్రాంతం పోరాటల పుట్టినిల్లని అన్నారు. భూస్వామ్యానికి వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో ఎన్నో ఉద్యమాలు జరిగాయని గుర్తు చేశారు. పేదల హక్కుల కోసం సిపిఐ ఎల్లప్పుడూ పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, పూర్ణచంద్రరావు, పత్తిపాటి నాగేశ్వరరావు, గడ్డం మనోహర్ చారి, జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుట్టబోరు ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించిన సర్పంచ్

**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 26:**
వెంకటాపురం గ్రామ పంచాయతీ లోని మామిళ్ళవాయి గుట్టబోరు ప్రజలకు నూతనంగా మోటార్ అమర్చి త్రాగునీటి సౌకర్యం కల్పించిన సర్పంచ్ మడకం మూలమ్మ. గత కొంతకాలంగా మోటార్ పనిచేయక ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ త్రాగు నీటి సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా వేసవికాలం త్రాగునీటి సమస్య దృష్ట్యా సత్వరమే స్పందించిన సర్పంచ్ నూతన మోటార్ అమర్చి త్రాగునీటి



సమస్యను పరిష్కరించారు.




# పూర్వ విద్యార్థుల ప్రత్యేక చొరవ అభినందనీయం

**- నెల్లిపాక సర్పంచ్ ముంద్రు రామకృష్ణ**

**- పాఠశాల ఆటో కోసం పూర్వ విద్యార్థుల సాయం**

**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 26:**



తమను తీర్చిదిద్దిన పాఠశాల పట్ల మమకారాన్ని చాటుకుంటూ, నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు తమ వంతు ఆర్థిక సాయాన్ని అందించారు. పాఠశాల కోసం ఆటో కొనుగోలు నిమిత్తం దాతలు అందజేసిన విరాళాలను శుక్రవారం గ్రామ సర్పంచ్ ముంద్రు వెంకట రామకృష్ణకు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి దాతలు పెద్ద ఎత్తున ముందుకు రావడం అభినందనీయమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివరాలను వెల్లడించారు, బేతినిడి వెంకట సత్యనారాయణ రూ. 25,000 అందజేశారు. అలాగే, బేతినీడి వెంకట రామకృష్ణ రూ. 25,000 విరాళంగా ఇచ్చారు. పాఠశాలకు చెందిన 198182 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన ఐదుగురు పూర్వ విద్యార్థులు (కె.సి.ఎస్. పాణి, కందుల రమేష్, తూము వెంకన్న, ఓబిలినేని వెంకటరమణ, సంక్రాంతి వెంకటేశ్వరరావు) ఒక్కొక్కరు రూ. 2,000 చొప్పున మొత్తం రూ. 10,000 అందజేశారు. మొత్తంగా దాతల నుంచి రూ. 60,000 ఆర్థిక సహాయం అందిందని సర్పంచ్ తెలిపారు. ఆర్థిక సాయం అందజేసిన దాతలందరికీ, వారి కుటుంబ సభ్యులకు గ్రామపంచాయతీ ప్రజల తరఫున, పాలకవర్గం తరఫున సర్పంచ్ ముంద్రు వెంకట రామకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పూర్వ విద్యార్థుల ఈ చొరవ నేటి విద్యార్థులకు, ఇతర దాతలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో సెలూన్ వ్యక్తిపై ఎస్ఐ దాడికి నిరసన

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 26:**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఖానాపూర్ లో సెలూన్‌కు వెళ్లిన స్థానిక ఎస్ఐ చందర్ తనను అన్నా అని పిలిచినందుకు రాములు అనే సెలూన్ వ్యక్తి నాయిబ్రాహ్మణునిపై దాడి చేసి, బూతులు తిట్టడాన్ని ఖండిస్తూ మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నల్ల బ్యాడ్జీలు ధరించి నాయి బ్రాహ్మణులు నిరసన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణుని పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం వైరా నియోజకవర్గ ఇంచార్జ్ మాడుగుల నాగరాజు, నాగేశ్వరరావు, ముద్దునూరి బుచ్చిబాబు, కడియాల నరేష్, వల్లోజు నాగరాజు, మార్కాపురం సురేష్, నిడికొండ నరసింహారావు, వల్లోజి లతీఫ్, కడియాల హరీష్, బీమా తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందు ప్రెస్ క్లబ్ కార్డుల ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

ఇటీవల నూతనంగా ఎన్నికైన ఇల్లందు ప్రెస్ క్లబ్ కు సంబంధించిన కార్డులను ఎమ్మెల్యే కోరం కనుకయ్య వారి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు మాటేటి మధు, తాడూరి శేఖర్ ల తోపాటు కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వరదిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విషయంలో పాత్రికేయుల పాత్ర అభినందనీయమన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మండల పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి అవసరమైన వివరాలను ప్రజా ప్రతినిధులు అధికారులుకు దృష్టికి తీసుకెళ్లి ఒక పరిష్కార మార్గం చూపడంలో పాత్రికేయుల పనితీరు వెలకట్టలేనిది అన్నారు. నిజాలను వెలికితీస్తూ ప్రజల మరణాలను పొందుతూ భవిష్యత్తులో ప్రభుత్వానికి ప్రజలకు సంధానకర్తగా పాత్రికేయులు పనిచేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు గురుం రాజేష్, ఉపాధ్యక్షులు కళ్ళేపల్లీ రవి, కోశాధికారి విజ్ఞాన్, రాధాకృష్ణ, రాజు , వీరన్న ప్రసాద్, మహేందర్ రెడ్డి డానియల్,శివ, చాంద్, సురేందర్ బాబు, సతీష్ లతో పాటు సర్పంచులు పాల్గొన్నారు.

# మే డే పోస్టర్ల ఆవిష్కరణ

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

ఇల్లందు మండలంలోని పోలారం, కొమరారం, మాణిక్యారం, మసివాగు, దేశ తండా ప్రాంతాల్లో మేడే పోస్టర్లను ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. హమాలీ గ్రామ పంచాయతీ సొసైటీ హమాలీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, నాయకులు రేస్ బోస్, పాయం వెంకన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చికాగో పోరాట అమరవీరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. మేడే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కోసం కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ప్రతి సంవత్సరం మేడే సందర్భంగా టీయూసీఐ జాతీయ, రాష్ట్ర కమిటీలు కార్మిక సమస్యలపై డిమాండ్స్ రూపొందిస్తాయని, ఈసారి దురాక్రమణ యుద్ధ భారాలకు వ్యతిరేకంగా మరియు నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కోసం ఉద్యమించాలని సూచించారు. పరాయి పాలనలోనే సాధించుకున్న కార్మిక సంఘాల



హక్కులు, కనీస వేతనాల చట్టాలను ప్రస్తుత పాలకులు రద్దు చేసి కార్మికులను కట్టుబానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.తెలంగాణలో నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు. మేడేను కార్మిక వర్గం స్ఫూర్తిగా తీసుకుని మరింత బలమైన ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీరామ్ కోటయ్య, గాంధీ, సత్యనారాయణ, లక్ష్మయ్య, వీరన్న, లస్కర్ లక్ష్మణ్, హమాలీ యూనియన్ నాయకులు వీరన్న, సునీల్, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## లియాఫీ మీడియా పబ్లిసిటీ చైర్మన్ నియామకం

**వరంగల్ సిటి ఏప్రిల్26 ప్రభాతవార్త**



భారతీయ జీవిత బీమా ఏజెంట్లు సమాఖ్య (లియాఫీ)1964 వరంగల్ డివిజన్ కార్యవర్గ సమావేశం డివిజన్ అధ్యక్షుడు పులి సుధాకర్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ సమావేశంలో డివిజన్ కమిటీలో పలు కీలక పదవులకు నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు.డివిజన్ మీడియా అండ్ పబ్లిసిటీ చైర్మన్ గా ఖిలా వరంగల్ మండలం రంగశాయిపేటకు చెందిన ఆవునూరి కుమారస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ కార్యక్రమాలు,ఏజెంట్ల సమస్యలు,సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతలను ఆయన సమర్థవంతంగా నిర్వహిస్తారని ఈ సందర్భంగా నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం అతను మాట్లాడుతూ యూనియన్ బలోపేతం,ఏజెంట్ల హక్కుల సాధన,వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్, రెసిడెంట్ సెక్రటరీ పబ్బా రాజా శ్రీనివాస్ ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఇల్లంద లో 'బడి బాట'

**వర్ధన్నపేట/ఏప్రిల్ 26 ప్రభాత వార్త**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో బుడగ జంగాల కాలనీలో 'బడి బాట' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి పాల్గొని ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. పిల్లల వివరాలు, పత్రాలను పరిశీలించి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.




ప్రభుత్వం విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పిచాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ రాంరెడ్డి, ఎం.ఈ.ఓ శ్రీధర్, తహశీల్దార్ విజయసాగర్, ఎంపీడీఓ వెంకటరమణ, సర్పంచ్ సాంబయ్య, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేసీఆర్ వదిలిన బాణమే కల్వకుంట్ల కవిత

**వర్ధన్నపేట/ఏప్రిల్ 26 ప్రభాత వార్త**

కేసీఆర్ వదిలిన బాణమే కల్వకుంట్ల కవిత అని వర్ధన్నపేట ఎమ్మెల్యే



కె.ఆర్ నాగరాజు అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే సూచించారు. మక్క రైతులు కొనుగోలు కేంద్రాల్లో బారుదన్ (గన్ని బ్యాగులు) లేక ఇబ్బందుల ఏర్పడుతున్నాయని ,రైతులు ఎవరైన బారుదన్ తెచ్చుకుంటే వారికి కావలిసిన ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిధులు లేక కొంత ప్రభుత్వం ఇబ్బంది పడుతుందని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు.కొనుగోలు కేంద్రాల్లో తూకంలో ఎలాంటి తేడాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా గన్ని బ్యాగులు తక్షణమే అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ పరిణామాలపై కూడా ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు. కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై మాట్లాడుతూ, పదిహేనేళ్లుగా దోచుకున్న సొమ్మును ఎలా పంచుకోవాలనే విషయంలో వచ్చిన విభేదాల వల్లే బీఆర్ఎస్ నేతలు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి కొత్త పార్టీలు పెడుతున్నారని ఆయన విమర్శించారు. కవిత ఏర్పాటు చేసిన పార్టీ కూడా కేసీఆర్ వ్యూహంలో భాగమేనని, ప్రజలను తప్పుదోవ పట్టించడానికే ఈ కొత్త నాటకానికి తెరలేపారని ఆరోపించారు. తెలంగాణలో ఇక బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఓ నీరజ, సొసైటీ ఇన్చార్జి కీరునాయక్, మున్సిపల్ ఛైర్మన్ పాలకుర్తి సారంగపాణి, మార్కెట్ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య, కమిషనర్ జోనా, తహశీల్దార్ విజయసాగర్, వైస్ ఛైర్ పర్సన్ శిభారాణి రాజేందర్, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీ రెడ్డి,పి.ఏ.సి.ఎస్ మాజీ ఛైర్మన్ రాజేష్ ఖన్నా,కౌన్సిలర్స్ పాపారావు,కమిలి భీమా నాయక్,తుమ్మల తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తున్న బిల్ల రాధిక మహేష్ దంపతులు

**గీసుగొండ ప్రభాతవార్త**



గీసుగొండ మండలంలోని పెద్ద గ్రామమైన మచ్చాపూర్ కు చెందిన ఆశ కార్యకర్త ఖిబిల్ల రాధిక భర్త మహేష్"లు తమ వంతు సామాజిక బాధ్యతను చాటుకుంటున్నారు. వీరు మచ్చాపూర్ గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో వినూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వీరు గ్రామంలో కిరాణం, కూరగాయల విక్రయ దుకాణాన్ని నిర్వహిస్తున్నారు . సాధారణంగా వినియోగదారులు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను కోరడం సహజం అయితే వాటి వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని తమ వద్దకు వచ్చే వినియోగదారులకు ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా బట్టతో తయారుచేసిన సంచులను పంపిణీ చేస్తున్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా తమ సొంత ఖర్చులతో గుడ్డ సంచులను తయారు చేయించి అందిస్తున్నారు. అలా చేయడమే కాక ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ కిరాణా సామానుకు, కూరగాయలను తీసుకోవడానికి వచ్చే వినియోగదారులకు క్లాత్ తో తయారైన సంచులు వెంట తెచ్చుకోవాలని చెప్పుతారు.ఈ సందర్భంగా రాధిక దంపతులు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షి ంచుకోవడం అందరి బాధ్యత అని మా వంతు ప్రయత్నంగా మేము ఉచితంగా గుడ్డతో తయారైన సంచులను అందిస్తున్నామని తెలుపుతున్నారు. ఈ విధంగా అందరూ ప్రయత్నిస్తే మన గ్రామానికి ప్లాస్టిక్ రహిత గ్రామంగా పేరు వస్తుందన్నారు. డిపిఓ అభినందనలు : ఆశా కార్యకర్త రాధిక మహేష్ లు సమాజానికి ఉపయోగపడే వినూతన కార్యక్రమాన్ని చేపట్టినందుకు వీరికి జిల్లా పంచాయతీ అధికారి "కటకం కల్పన" ఫోన్లో అభినందనలు తెలిపారు.

## ఇల్లందలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**వర్ధన్నపేట/ఏప్రిల్ 26 ప్రభాత వార్త**

మండలంలోని ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో 198990 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. చదువు పూర్తయి 35



వసంతాలు గడిచిన సందర్భంగా, వాట్సాప్ వేదికగా మిత్రులంతా ఏకమై ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన విద్యార్థులందరూ ఒకరోజు ముందుగానే గ్రామానికి చేరుకొని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించి, ఘనంగా సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ వేడుకలో ఒకే బ్యాచ్‌కు చెందిన మాజీ సర్పంచ్ సుంకరి సాంబయ్య, ప్రస్తుత సర్పంచ్ బేతి సాంబయ్య పాల్గొనడం విశేషం. దశాబ్దాల తర్వాత చిన్ననాటి మిత్రులను కలుసుకోవడం పట్ల అందరూ ఆనందం వ్యక్తం చేశారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆర్ఐ అడ్మిన్ రత్నం వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు వాసవి మాత త్యాగనిరతిని, ఆమె సందేశాన్ని కొనియాడారు. ఆమె మార్గం సమాజానికి ఆదర్శమని, ధర్మం, న్యాయం కోసం నిలబడాలని పిలుపునిచ్చారు. పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవోపేతంగా వాసవి మాత జయంతి వేడుకలు

**భక్తులకు అన్నసమారాధన**

**రాష్ట్ర పండుగగా ప్రకటన పట్ల సిఎం చిత్రానికి పాలాభిషేకం**

**పట్టణ ఆర్యవైశ్య నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం**

**పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

*దమ్మపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేట, మందలపల్లి గ్రామంల నడుమ వేంచేసియున్న శ్రీ శ్రీ హరిహర అయ్యప్ప స్వామి దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి మాత దేవాలయంలో ఆదివారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాసవి మాత జయంతి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేక అర్చనాధి కార్యక్రమాలు, సామూహిక సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమాలు వైభవోపేతంగా జరిపారు. అనంతరము భక్తులకు అమ్మవారి సన్నిధిలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఇదిలా ఉండగా వాసవి అమ్మవారి జయంతిని రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర పండుగగా ప్రకటించడం పట్ల ఆర్యవైశ్యులు సంతోషం వ్యక్తం చేశారు. వేడుకలను పురస్కరించుకొని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని వాసవి అమ్మవారిని దర్శించుకొని సారే సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

**పట్టణ ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం:**

వేడుకల్లో భాగంగా ఇటీవల ఎన్నికైన దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని జరిపారు. అధ్యక్షులుగా అత్తులూరి సతీష్ కుమార్, సెక్రటరీగా దారా శ్రీనివాసరావు, కిరాణా ట్రెజరర్‌గా దారా వెంకటేశ్వరావులు నియమితులయ్యారు. ఈ కార్యక్రమాలన్నీ పట్టణ ఆర్యవైశ్య సంఘం, మండల ఆర్యవైశ్య సంఘం, దమ్మపేట వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, జిల్లా ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ధారా యుగంధర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, అత్తులూరి వెంకట రామారావు, పైడి వెంకటేశ్వరావు, దమ్మపేట, మండల ఆర్యవైశ్య సోదరులు సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.







## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం అశ్వారావుపేట మండలంలో పర్యటించి పలు శుభకార్యక్రమాలలో పాల్గొన్నారు. మండలంలోని పాతనారంవారిగూడెం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభ, శిఖర, గ్రామదేవత ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో ఎమ్మెల్యే జారె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండువారిగూడెం గ్రామంలో మడివి ధర్మారావు  కనక దంపతుల కుమార్తె పూజశ్రీ నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. గుమ్మడపల్లి గ్రామంలో నక్కనబోయిన వారి వివాహ వేడుక, బత్తుల వారి వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఘనంగా వాసవి అమ్మవారి జయంతి ఉత్సవం

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆదివారం అమ్మవారి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు, కుంకుమ పూజా కార్యక్రమాలు జరిపారు. 365 కలిశాలతో అభిషేకాలు, 102 మంది కన్నె పిల్లలచేత, సుమంగళి స్త్రీల చేత కన్యకాంబ ప్రీతిగా కుంకుమార్చన పూజలు జరిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు దేవస్థానం అధ్యక్షులు కంచర్ల రామారావు ఆధ్వర్యంలో నిర్వహించగా వాసవి క్లబ్, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.






## గిరిజన గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట రూరల్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త :*

దమ్మపేట మండలంలోని మారుమూల కొండరెడ్ల గిరిజన ప్రాంతాలైన పూసుకుంట, కట్కూరు గ్రామాలలో అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే



జారె ఆదినారాయణ పర్యటించారు. ఈసందర్భంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులకు సూచనలు చేశారు.పాఠశాలలో జరుగుతున్న ప్రహరీ గోడ నిర్మాణాన్ని పరిశీలించి గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యాట్ల రాజి రెడ్డి,ఉపసర్పంచ్ కోండ్రు బాబురావు, మడకం రాజేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెం లో బడిబాట

*దమ్మపేట రూరల్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని డి గొల్లగూడెం ఆశ్రమ పాఠశాల ఆధ్వర్యంలో 99





రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బడిబాట కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా గ్రామస్తులకు పాఠశాలలో విద్య పట్ల అవగాహన కల్పించి ఆశ్రమ పాఠశాలలో విద్యా విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, వర్కర్లు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం మండలంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని తిరుమల కుంట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గ హప్రవేశాలు, రైతు శిక్షణా కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం అశ్వారావుపేటలో ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన ప్రారంభించనున్నారు. కావున ఎమ్మెల్యే పర్యటనను కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.



## అగ్ని ప్రమాదానికి గురైన మొక్కజొన్న చేలు

### సుమారు ఆరు లక్షలకు పైగా నష్టం

### కన్నీటి పర్యంతమైన రైతులు

**కారేపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

ఆరుగాలం శ్రమించి పంట చేతికందే సమయంలో కళ్ళు ఎదుటి అగ్నికి ఆహుతవుతుంటే చేల వద్ద బాధిత రైతులు రోదిస్తున్న తీరు వర్ణనాతీతం వివరాల్లోకెళ్తే చేలు సింగరేణి మండలం గుంపెల్ల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల ముగ్గురు రైతులకు సంబంధించి మొక్కజొన్న చేలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు ఆరు లక్షల రూపాయలకు పైగా మొక్కజొన్న కంకులు కాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది . దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి . మండల పరిధిలోని గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన గుగులోతు రామదాసు నాలుగు ఎకరాలు కుమ్మరి పాపారావు రెండున్నర ఎకరాలు మాదారం గ్రామానికి చెందిన నల్లాడి ఉపేందర్ రెండు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. పంట పూర్తిగా చేతికొచ్చిన తర్వాత కూలీలతో మొక్కజొన్న కంకులు చేను లోనే పోగు చేశారు. గత మూడు రోజులుగా విపరీతమైన ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఆదివారం మధ్యాహ్న సమయంలో రైతులు ఇండ్ల వద్దకు వచ్చారు. ఆ సమయంలో అగ్ని ప్రమాదం జరగడంతో ముగ్గురు రైతులకు సంబంధించి 8 ఎకరాల్లో పండిన మొక్కజొన్న పంట బూడిదయింది. దీంతోపాటు చేలో విద్యుత్ మోటర్లు కాలిపోయాయి. చేలో మంటలు వస్తున్నాయని సమాచారం తెలుసుకున్న రైతులు అగ్నిమాపక సిబ్బందికి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండల వ్యవసాయ అధికారి ఈ సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలాన్ని వద్దకు వచ్చి అగ్ని ప్రమాదాలకు గల కారణాలను పరిశీలించారు. నష్టపోయిన రైతులు రోధిస్తూ ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ ఘటనకు సంబంధించి కారణాలు తెలియలేదుదీనికి సంబంధించి బాధిత రైతులు కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ..



## అంగరంగ వైభవంగావాసవి మాత జయంతి

**అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు**

**నిరుపేద ఆర్యవైశ్య విద్యార్థికి 25 వేల విద్యా ఖర్చుకు వితరణ..**

**వైరా బస్టాండ్ లో ప్రయాణికులు అల్పాహారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ..**

**భగవద్గీత పఠనంలో గోల్డ్ మెడల్ సాధించిన మహిళలకు ఘన సన్మానం..**

**వైరా టౌన్ ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)**

వైరా వాసవి కళ్యాణ మండపం వైరా మండల పట్టణ ఆర్యవైశ్య మహాసభ సంయుక్త ఆధ్వర్యంలో. ఆదివారం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం.వాసవి మాత అమ్మవారి జయంతి సందర్భంగా వైరా ఆర్యవైశ్య కల్యాణ మండపంలోని అమ్మవారి విగ్రహానికి అభిషేకాలు మరియు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తొలుత అమ్మవారి జయంతి కార్యక్రమాన్ని అధికారిక పండుగ జాబితాలో చేర్చినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు వైరా మండల ఆర్యవైశ్య మహాసభ తరపున పూజా కార్యక్రమాలు అనంతరం స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ నందు అల్పాహార దాన కార్యక్రమం నిర్వహించారు .నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన ఆర్యవైశ్య పేద విద్యార్థినికి 25వేలు రూపాయలను ఇంజనీరింగ్ చదివేందుకు గాను విద్యా ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. అంతేకాక మైసూర్ దత్త పీఠం వారి నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన ఆర్యవైశ్య సోదరీమణులను శాలువాలతో ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణమండపం గౌరవ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు , అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి , సెక్రెటరీ నూకల శ్రీనివాసరావు (వాసు ), వైరా మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, ఆర్యవైశ్య మహాసభ సెక్రటరీ కొల్లా రాంబాబు వాసవి, డైమండ్ అధ్యక్షులు నంబూరు శ్రీనివాసరావు, డైమండ్ క్లబ్ సెక్రటరీవజినే పల్లి రవి, వనిత క్లబ్ సెక్రటరీ రాయల అన్నపూర్ణ , వనితా క్లబ్ కోశాధికారి మిట్టపల్లి సుధారాణి, కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, ఆర్యవైశ్య సంఘం నాయకులు నూకల ప్రసాదరావు, కటకం బిక్షమయ్య, కొణతం రాజారావు, బోనగిరి సతీష్, గజ్జల భాస్కర్, కొప్పురావూరి సత్యనారాయణ, తెల్లాకుల సందీప్, పెరుమాళ్ళ కటకం శివకృష్ణ, బోనాల సాయి నిఖిల్, కాజా కృష్ణమూర్తి, నాళ్ళ నాగేశ్వరరావు, రాయపూడి సత్యం, మిట్టపల్లి నాగేశ్వరరావు, నాళ్ళ గంగాధర్, రాయల కృష్ణారావు, గజ్జల నాగేశ్వరరావు, మిట్టపల్లి శ్రీమన్నారాయణ, రాయల ప్రసాదరావు, లగడపాటి బోసు,మహిళా భక్తులు వనమాణికుమారి, రాయపూడి రజని, నాళ్ల మల్లేశ్వరి, మిట్టపల్లి రాజ్యలక్ష్మి ్ర, రాయపూడి మాధవి, కొణతం గీత, కటకం దివ్య,రాయల రోజా, సుగ్గల మాధవి, నూకల వాణిశ్రీ, పాల్గొన్నారు.







## కనకపుడి నరసమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్

**కామేపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన కనకపుడి వీరస్వామి మాతృమూర్తి కనకపుడి నరసమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.అట్టి విషయం తెలియగానే తెలంగాణ మాదిగ హక్కుల దండో రా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ వారి నివాసానికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి ఆదివారం పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కు టుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో టీఎంహెచ్డీ జిల్లా అధ్యక్షులు దుపెల్లి శ్రీను మాదిగ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మునగలేటి వీరస్వామి మాదిగ,ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి మందాకుమార్ మాదిగ,రఘునాథపాలెం మండల అధ్య క్షులు కాంపాటి ఉపేంద్ర మాదిగ,యువ సేన జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల నరేష్ మాదిగ,స్టూడెంట్ యూనియన్ జిల్లా అ ధ్యక్షులు కొండపల్లి మధు మాదిగ,ఖమ్మం టౌన్ నాయకులు పాల్గొని నివాళు లర్పించారు.






## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ముచ్చర్ల సర్పంచ్ లూసీ

**కామేపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న



ఫార్మేషన్ రోడ్డు పనులను సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆదివారం పరిశీలించారు.పెద్దమ్మ తల్లి గుడి నుండి జగన్నాథ్ తండా రోడ్డు వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్వహిస్తున్నారు.అట్టి పనులను క్షేత్రస్థాయిలో మండుటెండలను సైతం లెక్కచేయ కుండా సర్పంచ్ పరిశీలించారు.ఈ రోడ్డు నిర్మాణం వలన ప్రజలు, రైతులకు, వాహనదారులకు ఎంతగానో ప్రయో జనం కలుగుతుందని ఈ సంద ర్భంగా ఆమె తెలిపారు.

## వ్యాపారి గణేష్ కు నివాళులు అర్పించిన బి ఆర్ఎస్ నేతలు

**కారేపల్లి: ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

సింగరేణి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బావనాసి



గణేష్ (67)అనారోగ్యంతో ఆదివారం తన నివాసంలో మృతి చెందారు.గణేష్ మృత దేహానికి మాజీ ఎంపిపి రావూరి శ్రీనివాస రావు, నాయకులు అజ్మీరా వీరన్న లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లి వెంకటేశ్వర్లు, పుట్ట నాగేశ్వరావు, ఎర్ర నరసింహారావు, మోరి శెట్టి కిరణ్, ఓరుగంటి రంగా, సిహెచ్ వెంకటేశ్వర్లు ,సాయి , మధు, రామరావు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు

## కనకపుడి నరసమ్మకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**కామేపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కనకపుడి వీరస్వామి మాతృమూర్తి నరసమ్మ (85) అనారోగ్య కారణాలతో మృతి చెందింది.ఆదివారం ఆమె మృతదేహంపై కాంగ్రెస్ నాయకులు గాదె రాంబాబు,రేగళ్ల రాము, కోల వెంకటేశ్వర్లు,చల్లా వెంకన్న పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆమె మృతి పట్ల సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాడేపల్లి నరసయ్య,చల్లా సతీష్,కోలా శ్రీను,షంషుద్దీన్,స్థానికులు, రాజకీయ పక్షాల నాయకులు,ఎమ్మార్పీఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.




## వివాహ వేడుకలకు హాజరైన డాక్టర్ మట్ట...

### - పలువురిని పరామర్శించిన డాక్టర్ మట్ట...

సత్తుపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



సత్తుపల్లి మండలం లోని పలు గ్రామాల్లోని ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు,శుభకార్యక్రమాలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద హాజరై చిన్నారులనుఆశీర్వదించారు. మండలంలోనిగంగారం గ్రామానికి చెందిన నాగం రాంబాబు కుమార్తె వివాహ ప్రదానం కార్యక్రమంలో నూతన వధువును ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనందబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యమాల ముత్యాలరావు, మున్సిపల్ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, గ్రామ కాంగ్రెస్ నాయకులు కోలగట్ల చెన్నారావు, బండారు మారేశ్వరరావు, కావేటి అప్పారావు, బెజవాడ శ్రీనివాసరావు,కోటమర్తి జోహార్ లాల్,కొండపల్లి మహేష్, మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణంలోని మాధురి ఫంక్షన్ హాల్ లో నున్న శ్రీకాంత్ మాధవి కుమార్తెహరిణి వస్త్రాలంకరణ కిరాణా మర్చంట్ ఫంక్షన్ హాల్ నందు చిన్ననాటి మిత్రులు మొరిసెట్టి సాంబశివరావు నాగమణి మనవ రాళ్ల తేజస్వి, లక్ష్మి హంసిక, సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో మానుకోట సత్యనారాయణ (మాధురి మధు )మంగతాయారు కుమారుడు వెంకట సాయి భవ్య శ్రీ లను, లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో మామిళ్ళ కోటేశ్వరరావు యాదవ్, శారద కుమారుడు అశోక్ యాదవ్ వివాహ వేడుకల్లో పాల్గొని చిన్నారులను డాక్టర్ మట్టదయానంద్విజయకుమార్ ఆశీర్వదించారు.




## పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తున్న బిల్ల రాధిక మహేష్ దంపతులు

గీసుగొండ ప్రభాతవార్త




గీసుగొండ మండలంలోని పెద్ద గ్రామమైన మచ్చాపూర్ కు చెందిన ఆశ కార్యకర్త బిల్లి రాధిక భర్త మహేష్"లు తమ వంతు సామాజిక బాధ్యతను చాటుకుంటున్నారు. వీరు మచ్చాపూర్ గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో వినూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వీరు గ్రామంలో కిరాణం, కూరగాయల విక్రయ దుకాణాన్ని నిర్వహిస్తున్నారు . సాధారణంగా వినియోగదారులు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను కోరడం సహజం అయితే వాటి వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని తమ వద్దకు వచ్చే వినియోగదారులకు ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా బట్టతో తయారుచేసిన సంచులను పంపిణీ చేస్తున్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా తమ సొంత ఖర్చులతో గుడ్డ సంచులను తయారు చేయించి అందిస్తున్నారు. అలా చేయడమే కాక ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ కిరాణా సామానుకు, కూరగాయలను తీసుకోవడానికి వచ్చే వినియోగదారులకు క్లాత్ తో తయారైన సంచులు వెంట తెచ్చుకోవాలని చెప్పుతారు. ఈ సందర్భంగా రాధిక దంపతులు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షి ంచుకోవడం అందరి బాధ్యత అని మా వంతు ప్రయత్నంగా మేము ఉచితంగా గుడ్డతో తయారైన సంచులను అందిస్తున్నామని తెలుపుతున్నారు. ఈ విధంగా అందరూ ప్రయత్నిస్తే మన గ్రామానికి ప్లాస్టిక్ రహిత గ్రామంగా పేరు వస్తుందన్నారు. డిపిఓ అభినందనలు : ఆశా కార్యకర్త రాధిక మహేష్ లు సమాజానికి ఉపయోగపడే వినూతన కార్యక్రమాన్ని చేపట్టినందుకు వీరికి జిల్లా పంచాయతీ అధికారి "కటకం కల్పన" ఫోన్లో అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ నేత గుమ్మళ్ల కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ మట్ట..

సత్తుపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలం సత్యనారాయణపురం గ్రామానికిచెందినపాకలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మళ్ళ అప్పారావు తండ్రి గుమ్మళ్ళ లక్ష్మయ్య ఇటీవల మరణించగ ఆదివారం కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ స్వగ్రామైనసత్యనారాయణపురం వెళ్లి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదే గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గుంటుపల్లి చెన్నారావునివాసంలో సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణునుఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ ధారావత్ సునీత కృష్ణ, డాక్టర్ దయానంద్ లను,శాలువాతో సన్మానించారు..ఈ



కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనందబాబు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగాదెచెన్నకేశవరావు, పాకలగూడెం గ్రామ సర్పంచ్ ధారావత్ సునీత కృష్ణ, ఉప సర్పంచ్ చిన్నంశెట్టి మాధవ్, మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఘనంగా హైందవ సమ్మేళనం..

సత్తుపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త:





వేంసూరు మండలం రాయుడుపాలెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధి నందు నిర్వహించిన హైందవ సమ్మేళనం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, ధర్మ పరిరక్షణ, హిందూ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ అనే సందేశాన్ని బలంగా చాటారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, జై శ్రీరామ్ నినాదాలతో వాతావరణం మార్మోగింది. కార్యక్రమం మొత్తంఆధ్యాత్మికఉత్సాహంతో, ధర్మ చైతన్యంతో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి పూర్వ ఏబీవీపీ నాయకులు గుంటూరు ఆర్డీవో తాతా మోహన్ రావు, డీఎన్వి కృష్ణారెడ్డి, లో హాజరు కాగా ప్రబోధ గురువులు పెద్దలు రత్నాకర్ గురుజీ పాల్గొని హిందూ ధర్మం యొక్క ప్రవచనాలు వివరించారు. ఇలాంటి సమ్మేళనాలు హిందూ సమాజానికి ఐక్యతను పెంపొందించి, ధర్మంపై నమ్మకాన్ని మరింత బలపరుస్తాయని ప్రజల్లో విశ్వాసం.

## ఇల్లందలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వర్ధన్నపేట/ఏప్రిల్ 26 ప్రభాత వార్త

మండలంలోని ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో 198990 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. చదువు పూర్తయి 35 వసంతాలు గడిచిన సందర్భంగా, వాట్సాప్ వేదికగా మిత్రులంతా ఏకమై ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన విద్యార్థులందరూ ఒకరోజు ముందుగానే గ్రామానికి చేరుకొని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించి, ఘనంగా సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ వేడుకలో ఒకే బ్యాచ్‌కు చెందిన మాజీ సర్పంచ్ సుంకరి సాంబయ్య, ప్రస్తుత సర్పంచ్ బేతి సాంబయ్య పాల్గొనడం విశేషం. దశాబ్దాల తర్వాత చిన్ననాటి మిత్రులను కలుసుకోవడం పట్ల అందరూ ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రజలు స్వీయగణన నమోదును సద్వినియోగం చేసుకోవాలి

ఈ నెల 26 నుంచి మే10 వరకు నమోదు కు అవకాశం

స్వీయ గణన లో కుటుంబ సభ్యుల వివరాల నమోదు లో విద్య,ఉపాధి,నివాస పరిస్థితులు తప్పనిసరి

కుటుంబ వివరాల నమోదు

ప్రక్రియ లో తప్పులు లేకుండా చూసుకోవాలి

విద్యావంతులు స్వీయ గణన ను బాధ్యతగా తీసుకోవాలి

వరంగల్ జిల్లా కలెక్టర్

డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటీ ఏప్రిల్26 ప్రభాతవార్త

భారత జనగణన 2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి అధికారులు,ప్రింట్!!ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు టీపీటీ ద్వారా స్వీయ గణన విధానం,దాని ప్రాముఖ్యత పై విపులంగా వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జనాభా గణన 2027కు సంబంధించి మొదట ఇండ్ల గణన చేపడుతున్న నేపథ్యంలో ఈ నెల 26 నుంచి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ స్వీయ గణన విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ విధానం ద్వారా సమయపాలన, ఖచ్చితత్వం పెరగడమే కాకుండా పారదర్శకత కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఇందుకుగాను మొదట https://se.census.gov.in లింకును ఓపెన్ చేసి సెల్ఫ్ ఎన్యూమరేషన్ (హెచ్ఎల్ఓ) లాగిన్ వద్ద తెలంగాణ ఎంపిక చేసి, క్యాప్చా ఎంటర్ చేసి వెరిఫై,ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు.వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నెంబర్ నమోదు చేయాల్సి ఉంటుందన్నారు.ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలని వచ్చిన ఓటీపీ ఎంటర్ చేసి వెరిఫై,ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు.తరువాత వాళ్లకు నచ్చిన భాషను ఎంచుకోవచ్చన్నారు.వారి జిల్లా,పట్టణం/గ్రామం,పిన్ కోడ్ వివరాలు నమోదు చేయాలని సూచించారు.తమ మొబైల్ లో లొకేషన్ ఆన్ చేసి,వారి ఇంటి వద్ద రెడ్ మార్క్ సెట్ చేయాల్సి ఉంటుందన్నారు.ఇళ్ల వివరాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, ప్రివ్యూ ద్వారా చెక్ చేసి సబ్మిట్ చేయాలన్నారు. అనంతరం హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్ఈ ఐడీ వస్తుందని చెప్పారు.దాన్ని స్క్రీన్ షాట్ లేదా నోట్ చేసుకుని భద్రపరచాలన్నారు.మే 11 తర్వాత మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఈఎస్ఈ ఐడి చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.స్వీయ గణనలో కుటుంబ సభ్యుల వివరాలు,విద్య,ఉపాధి, నివాస పరిస్థితులు వంటి అంశాలను సరిగ్గా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ సూచించారు.తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఖచ్చితమైన డేటా అందుబాటులోకి వస్తుందని తెలిపారు.అధికారులు ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,గ్రామ, వార్డు స్థాయిలో ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. మీడియా ప్రతినిధులు కూడా స్వీయ గణనపై ప్రజల్లో చైతన్యం కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు.జిల్లాలో స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.సెన్సెస్ అవేర్నెస్ లో భాగంగా క్యాప్ లు పంపిణీ చేసి విస్తృతంగా అవేర్నెస్ తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిఓసిడి పుష్పలత, దుర్గరాజ్ సుభాష్ , జిల్లా అధికారులు, కలెక్టరేట్ స్టాఫ్ వివిధ శాఖల అధికారులు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం కు రైతులంతా హాజరుకండి

## కామేపల్లి ఏవో తారా దేవి

*కామేపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :*



రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం సోమవారం ఉదయం 9 గంటలకు రఘునాధపాలెం రైతువేదిక లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో జరుగుతుందని కామేపల్లి ఏవో బి.తారా దేవి ఆదివారం తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగిస్తారని తెలి పారు. రైతులంతా కార్యక్రమం లో పాల్గొనాలని, శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పొందా లని కోరారు. ఈ సదవకాశం ను సద్వినియోగం చేసుకోవా లని ఆమె కోరారు.

# గ్రామాల్లో బూత్‌కమిటీలే ప్రధానం

## డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్

*తల్లాడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ పెంచేలా గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు కృషిచేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ కోరారు. ఆదివారం పినపాక గ్రామంలో సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టి అని కేంద్రంలో బిజేపి



అనుసరిస్తున్న విధానాల వలన ఆర్ధిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని సర్ పేరుతో ఓట్లను రద్దు చేయడం కోసం ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. గ్రామంలో పార్టీ పటిష్ఠంగా ఉండాలంటే బూత్ స్థాయి కమిటీలే ప్రధానం అని బూత్ కమిటీలను సమర్ధవంతంగా నియమించాలని సర్పంచ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గంతో పాటు నాయకులు పాల్గొన్నారు

# వాసవి కన్యకా పరమేశ్వరి దయతోనే తాను సర్పంచ్‌గా ఎన్నికయ్యా

## తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు

*తల్లాడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*

వాసవి కన్యకా పరమేశ్వరి దయతోనే తాను మేజర్ పంచాయితీ సర్పంచ్‌గా ఎన్నికైనట్లు తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు పంచాయితీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్యవైశ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ తాను పద్దెనిమిది సంవత్సరాల పాటు అయ్యప్ప దీక్షను వాసవి కళ్యాణ మండపంలోనే ముగించానని, తనతో పాటు ఎంతో మంది దీక్షా పరులు రెండు దశాబ్దాల నుండి కొనసాగిస్తూ వస్తున్నారని ఈ రోజున నేను సర్పంచ్‌గా గెలిచానంటే ఆమె అనుగ్రహమే కారణం అని ప్రభుత్వం తొలిసారిగా ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించడం అందులో తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని కొనియాడారు. సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవలో ఆర్యవైశ్యులు ముందుండాలని, లయన్స్ క్లబ్ ద్వారా కూడా గుర్తింపు తెచ్చుకుంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కేతేపల్లి భాస్కరరావు, జవ్వాజి నగేష్, దారా శ్రీనివాసరావు, లగడపాటి నెహ్రూ, కొత్తగుండ్ల వెంకటేశ్వరరావు, మిట్టపల్లి కృష్ణ, బండారు భద్రయ్య, వేమిశెట్టి వెంకటేశ్వరరావు, దారా సత్యనారాయణ, నేరెళ్ళ చిన్నస్వామి, పలువురు మహిళలు, షేక్ కమాల్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా దర్బార్ పదమూడు గ్రామాలకేనా?

### మిగతా గ్రామాల్లో ప్రజలు లేరా?

### లేకా సమస్యలు లేవా?

### బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న విమర్శలు...

*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 26(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలో గత శనివారం13 గ్రామపంచాయతీలకు ఒకే చోట ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం పూర్తిగా అన్యాయమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న అన్నారు. ప్రజా దర్బార్ పదమూడు గ్రామాలకేనా, మిగతా గ్రామాల్లో ప్రజలు లేరా? లేకా సమస్యలు కానరావట్లేదా అని విమర్శించారు.



ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను కప్పి పుచ్చుకోవడం కోసం ప్రజా దర్బార్ అనే కార్యక్రమంతో డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడం చేత కా!!!కప్రాజలను మెప్పించలేకా మళ్ళీ ఇదొక డ్రామా అని వారు ఎద్దేవా చేశారు. గతంలో ప్రజా పాలన పేరుతో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు ఏ మూసీ నదిలో వేశారో చెప్పాలన్నారు. దమ్ముంటే ఎన్నికల ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అంతేగాని ఇలాంటి ప్రజలను మభ్య పెట్టె కార్యక్రమాలు చేస్తే ప్రజలు నమ్మేస్థితిలో లేరని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో అడుగుబెట్టే ధైర్యం లేక ప్రజా దర్బారు అనే కార్యక్రమంతో ఇక్కడికి ప్రత్యక్షమై ప్రజలను డైవర్ట్ చేస్తున్నారని వారు తేల్చి చెప్పారు. గతంలో మీ ఇందిరమ్మ కమిటీలు ఏ ఒక్క నిరుపేదకు కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. చేతనైతే రెండో విడతలేనైనా అసలైన లబ్ధిదారులకు ఇండ్లు అందేలా చూసి ప్రజల ఆశీర్వాదం పొందాలి తప్ప, ఇలాంటి దర్బారులతో ప్రజలు దయతల్చరని చెప్పారు. ఇప్పటికైనా ఇచ్చిన ప్రధానమైన ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల ఆశీర్వాదం తీసుకోవాలి కానీ ఇలా మాయమాటలతో కాదని అన్నారు. కనుక తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని వీరన్న హెచ్చరించారు.

# బాలల భవిష్యత్తుకు... బడిబాట..

*కొణిజర్ల 26ప్రభాత వార్త :*

నేటి బాలలకు ఉన్నత విద్యనందించి, ఉన్నత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం ద్వారానే.. సమాజానికి గొప్ప పౌరులనుగా తయారు




చేయచ్చునని. అందుకు విద్యార్థి దశనుండే చదువుల బడిబడికి పునాది బాటలు వేయాలని ముస్లిం మైనార్టీ ప్రిన్సిపాల్ లింగాల జితేష్ పాటిల్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా బడిబాట కార్యక్రమాన్ని ఆదివారం నాడు మండల పరిధిలో అమ్మపాలెం గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలొ భాగంగా గ్రామం వీధులలో ర్యాలీగా వెళ్లి పిల్లలను బడికి పంపండి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి , గుడికి వెళ్తే భక్తుడు అవుతాడు బడికి వెళ్తే యుక్తుడు అవుతాడు, ఎన్ని ఉన్నా చదువు లేకుంటే సున్నా అని నినాదాలు చేశారు .కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మిద్దె రవి , పిఈటి సాయి కృష్ణ , నర్సింగ్ ఆఫీసర్ ఆశలత, విద్యార్థులు పాల్గొన్నారు.







# ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవ వేడుకలు

*నేలకొండపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*

ఆర్యవైశ్య కులస్తుల ఆరాధ్య దేవత అయిన శ్రీ వాసవి కన్యకా




పరమేశ్వరి మాత పుట్టిన రోజైన వైశాఖ మాస శుక్లపక్షం దశమి ఆదివారం నేలకొండపల్లి గ్రామం లోని సత్యసాయి బాబా మందిరం నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం వారిచే శ్రీవాసవి అమ్మ వారికి అభిషేకములు, గోపూజ, కుంకుమ పూజ, అమ్మ వారికి వడి బియ్యం పోయటం, చిన్న పిల్లలని కన్యకలుగా అమ్మవారి



రూపంలో పూజిస్తూ వారికి తాంబూలం ఇవ్వటం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మ దినోత్సవం ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సవ వేడుకలు నిర్వహించాలని అధికారికంగా ప్రకటించి జీవో అమలు చేయడం పట్ల ఆర్యవైశ్య కులస్తులు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా స్థానిక పిఎస్ఆర్ సెంటర్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్యవైశ్య కులస్తులు పాలాభిషేకం చేశారు. ఆర్యవైశ్య కులస్తుల ఆరాధ్య దేవత అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు రాష్ట్ర ప్రభుత్వం సముచిత రీతిలో గుర్తింపుని ఇవ్వడం పట్ల ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటెట్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు, ఆర్యవైశ్య సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్స్ రేగూరి వాసవి, డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, వాసవి క్లబ్స్ జిల్లా వైస్ గవర్నర్ కొత్తా రమేష్, రీజియన్ చైర్మన్, గోళ్ళ నరసింహారావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గెల్లా కృష్ణారావు, జోన్ చైర్మన్ బోనగిరి రామశేషయ్య, వాసవి భవన్ అధ్యక్షులు మాటూరు సుబ్రహ్మణ్యం, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు ఎర్ర నాగేశ్వరరావు, తెల్లాకుల అశోక్, అయ్యప్ప శీను, ఈగ అనిల్ కుమార్, కొత్త భవాని, కొత్త శారద, దోసపాటి కల్పన, కొత్త కరుణ, దోసపాటి ఉషారాణి, తెల్లాకుల జయశ్రీ, అత్తులూరి నాగలక్ష్మి ్ర, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, వివివాసవి క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# వైద్యశాలలపై మరింత పర్యవేక్షణ పెరగాలి

**ప్రజారోగ్యంపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలకు సిఫారసు చేస్తా**

**ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలి**

**సీజనల్ వ్యాధులపట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి**

**సమీక్షా సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

వైద్యశాలలపై మరింత పర్యవేక్షణ పెరగాలని, ప్రజారోగ్యం పట్ల ఏమాత్రం నిరక్ష్యం వహించినా సంబంధిత అధికారులపై చర్యలకు సిఫారసు చేస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా వైద్యశాల మొదలుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వరకు ఎక్కడా మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సామాన్య ప్రజలు నమ్మకంతో ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారని, వారికి అందు బాటులో ఉన్న వనరులతోనే నాణ్యమైన చికిత్స అందించి ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. వైద్యశాలల్లో రోగులకు, సహాయకులకు కావాల్సిన సదుపాయాలు సమకూర్చాలని, పారి శుధ్యం, నీటి వసతి వంటివాటిపై ప్రేత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతా ల్లో వైద్య సేవలను బలోపేతం చేయాలని, మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరాల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులు, అవసరమైన వైద్య పరికరాలు మరియు మందుల నిల్వలపై సమగ్ర నివేదికను వెంటనే తనకు అందజేయాలని అధికారులను కోరారు. వైద్యులు, సిబ్బంది విధుల్లో అలసత్వం ప్రదర్శించకుండా జవాబుదారీతనంతో పనిచేయాలని, అప్పుడే పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని ఆయన ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బంకుల్లో నో స్టాక్.... పెట్రోల్ , డీజిల్ కోసం కష్టాలు




**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 26:**

పశ్చిమ ఆసియాలో యుద్ధం కారణంగా దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ముందు నుంచే వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో గత కొద్ది రోజులుగా మండలంలో వీటి కొరత స్పష్టంగా కనిపిస్తోంది. మండల పరిధిలో మూడు పెట్రోల్ బంకులు ఉండగా గత పది రోజులుగా బంకులకు పెట్రోల్ డీజిల్ సరఫరా తగ్గిపోయింది. అరకొర ఇబ్బందులు పడుతున్నా కానీ ప్రజలకు పెద్దగా సమస్య కాలేదు. కానీ రెండు రోజులుగా మూడు బంకులకు పెట్రోల్ డీజిల్ రవాణా సక్రమంగా జరగడం లేదు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వేసవికాలం కావడంతో పొలం దుక్కులు, భూమి చదును పంది పనుల కోసం జెసిబిలు, డోజర్లు, ట్రాక్టర్ల వంటి యంత్రాల వినియోగం ఎక్కువైంది. దీని కారణంగా సహజవాడకం కంటే డిమాండ్ మరింత పెరిగింది. ఇదే సమయంలో బంకులకు పెట్రోల్, డీజిల్ సరఫరా తగ్గటంతో వినియోగదారులు నానా అవస్థలు పడుతున్నారు. ఆదివారం రెండు బంకుల్లోనూ పూర్తిగా నో స్టాక్ బోర్డ్ పెట్టగా, ఒక బ్యాంకులో ఉన్న కొద్దిపాటి పెట్రోల్, డీజిల్ సాయంత్రం సమయానికే ఖాళీ అయిపోయింది. కొద్ది మోతాదులో ఉన్న బంక్ వద్ద పెట్రోల్, డీజిల్ కోసం జనం బారులు తీరారు. తమ వాహనాలను పక్కనపెట్టి క్యాన్లను క్యూలో పెట్టారు. పరిస్థితిని గమనించిన నిర్వాహకులు ముందుగా టోకెన్లు ఇచ్చి సరఫరా సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సి వచ్చింది.

## నేటి నుంచి రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమం

**రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ టి. భరత్**

**కొత్తగూడెం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

జిల్లాలో రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం, భద్రాద్రి కొత్తగూడెం మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా "రైతు ముంగిట శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ టి. భరత్ తెలిపారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 27 నుండి మే 24 వరకు జిల్లాలోని 23 మండలాల్లో నిర్వహించబడనుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ టి. భరత్ మాట్లాడుతూ, తక్కువ యూరియాను వినియోగించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అవసరానికి మించిన రసాయనాల వినియోగాన్ని తగ్గించడం ద్వారా ప్రకృతి సమతౌల్యాన్ని పరిరక్షించవచ్చని సూచించారు. పంట మార్పిడి విధానాలను అనుసరించడం ద్వారా సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుందని వివరించారు. మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను ఎంపిక చేసుకొని సాగు చేస్తే అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సాగునీటిని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి వనరులను అందించగలమని చెప్పారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి సాధ్యమవు తుందని వెల్లడించారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని శాస్త్రవేత్తల సూచనలను అనుసరించడం ద్వారా వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ టి. భరత్ సూచించారు.

# ఫెర్టిలైజర్స్ దుకాణాల దోపిడి

**రైతన్నలపై భారంగా నాసిరకం ఎరువులు**

**నాసిరకం ఎరువుల విక్రయాలతో రైతన్నల కు నష్టం**

**జీరో దందాతో కోట్లు గడి స్తున్న ఫెర్టిలైజర్స్ యజమానులు**

**నామమాత్రపు తనిఖీలతో వ్యవసాయ శాఖ అధికారులు**

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

వ్యవసాయంపై ఆధారపడిన రైతన్నలను లక్ష్యంగా చేసుకుని ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో జరుగుతున్న అక్రమాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. నాసిరకం ఎరువుల విక్రయాలు, జీరో దందాలు, అధికారుల నామమాత్రపు తనిఖీలు కలిసి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగులుస్తున్నాయని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.నాసిరకం ఎరువులతో రైతులకు నష్టంపంటల దిగుబడి పెరుగుతుందని నమ్మించి కొందరు ఫెర్టిలైజర్స్ దుకాణాల యజమానులు నాణ్యతలేని ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్యాకెట్లపై ఉన్న వివరాలు ఒకలా ఉండగా, లోపల ఉన్న పదార్థం మరోలా ఉండటంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతన్నలు వాపోతున్నారు. దీనివల్ల పెట్టుబడి మొత్తం నష్టపోతున్న పరిస్థితి ఏర్పడుతోంది. 'జీరో దందా'తో కోట్ల లాభాలుకొన్ని దుకాణాల్లో ఎరువులు ఇవ్వాలంటే తప్పనిసరిగా ఇతర ఉత్పత్తులు కూడా కొనాలని ఒత్తిడి చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. ఈ 'జీరో దందా' పేరుతో అవసరం లేని మందులు, సూక్ష్మ పోషకాలు రైతులకు బలవంతంగా అమ్ముతూ దుకాణదారులు కోట్ల రూపాయలు గడిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నామమాత్రపు తనిఖీలేనా?వ్యవసాయ శాఖ అధికారులు తరచూ తనిఖీలు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, అవి కేవలం పేరుకే జరుగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. ముందస్తు సమాచారం ఇచ్చి తనిఖీలు నిర్వహించడం వల్ల అక్రమాలు బయటపడటం లేదని రైతు సంఘాల నేతలు అంటున్నారు. నాణ్యత పరీక్షలు కఠినంగా నిర్వహించకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చిందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. రైతుల డిమాండ్లునాసిరకం ఎరువులపై ప్రత్యేక దాడులు నిర్వహించాలిజీరో దందాపై కఠిన చర్యలు తీసుకోవాలిప్రతి బ్యాచ్ ఎరువులపై ల్యాబ్ పరీక్షలు తప్పనిసరి చేయాలిబాధ్యులపై లైసెన్స్ రద్దు చర్యలు చేపట్టాలివ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న రైతన్నలను రక్షించాలంటే ఎరువుల విక్రయ వ్యవస్థపై కఠిన పర్యవేక్షణ అవసరమని రైతులు కోరుతున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## ఐ.యల్.పి.ఏ జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా భానుప్రియ ఏకగ్రీవ ఎన్నిక

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.యల్.పి.ఏ) జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యురాలు మహిళా న్యాయవాది సుంకర భానుప్రియ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాగపూర్ లో జరిగిన జాతీయ మహ సభలో ఇండియాన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జాతీయ కౌన్సిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షురాలిగా సుజాత చౌదంతే, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యన్.జే.సాంసన్ కార్యవర్గ సభ్యురాలిగా సుంకర భానుప్రియ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జ్యోతిరావు పూలే, డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం తో ఆవిర్భావించిన ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(ఐ.యల్.పి.ఏ) న్యాయవాదుల అభ్యున్నతి కోసం న్యాయవాదుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తు, సమాజం లో అణగారిన వర్గాల ప్రజలకు రాజ్యాంగ ఫలలు అందరికీ అందాలని, సమానత్వం కోసం, సమన ఆవకాశాలు అందరికి అందాలని సమసమాజ నిర్మాణం కోసం బామ్ సేఫ్ కు అనుబంధం గా పని చేస్తున్న సంస్థ ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అని సుంకర భానుప్రియ తెలిపారు. పూలే అంబేద్కర్ ఐడియలజీ, పే బ్యాక్ టూ సోసైటి లక్ష్యంగా పని చేస్తున్న సంఘం ఐ.యల్.పి.ఏ లో అందరు సభ్యులుగా చేరి సమసమాజ నిర్మాణం లో భాగస్వామ్యం కావాలని భానుప్రియ పిలుపునిచ్చారు. భానుప్రియ నియమకం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో మరోసారి నిలిపిందని ఇండియాన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర భాధ్యులు న్యాయవాదులు జనపరెడ్డి గోపి కృష్ణ, మారపాక రమేష్, మహమ్మద్ సాదిక్ పాషా, డి.సామంత్, యెర్రా కామేష్, యెర్రాపాటి కృష్ణ హర్షం వ్యక్తం చేశారు.